

అద్దంకిలో ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి, కలెక్టర్ వినోద్‌కుమార్

## అట్రాసిటీ బాధితులకు

# సత్వర న్యాయం

- చిత్తశుద్ధితో ఎస్సీ, ఎస్టీలకు మేలు చేయాలి
- జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు చట్ట ప్రకారం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు. సంఘటన జరిగిన 24గంటల్లోనే కేసు నమోదు చేసి దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలని పోలీసులకు సూచించారు. గడిచిన 9 నెలలో 44 కేసులు నమోదు కాగా 26 కేసులు చార్జిషీట్ వేయగా 18 కేసులు దర్యాప్తులో ఉన్నాయన్నారు. కులధృవీకరణపత్రాల జారీలో జాప్యం జరుగుతుందని డీఎస్పీలు, కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 40 శాతం ఎస్సీ, ఎస్టీ జనాభా కలిగిన ప్రాంతాల్లో కేసులు, హక్కులు ఉల్లంఘన జరుగుతుంటే ఆయా గ్రామాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎస్సీఎస్టీలకు మేలు చేయడంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ భూ సమస్యలు అధికంగా ఉండే గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

### ఎంపికైన సభ్యులు

జిల్లా స్థాయి నిఘా పర్యవేక్షణ కమిటీలో నూతనంగా దొడ్డుపోతు రాజు, ఉన్నం సుధాకర్, కె.రిబ్కా, వేము భగవాన్‌దాసు, కె.వెంకటప్రసాద్, మిల్టన్, రాజాసాల్మన్, దాసరి ఇమానీయేలను ఎంపిక చేసి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్, కన్వీనర్ జె.రాజాదెబోరా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్



ఆటోడ్రైవర్లకు చెక్ అందజేస్తున్న బాపుడా చైర్మన్ రాజశేఖర్‌బాబు, ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్ తదితరులు



చీరాలలో ఆటో డ్రైవర్ల సేవలో కరపత్రాలను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

# ఆటోవాలాకు ఆర్థిక దన్ను

## ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

- ఆటోవాలాల ఖాతాలకు రూ.15 వేలు జమ
- జిల్లాలో 6,859 మందికి..రూ.10.28 కోట్ల లబ్ధి
- మోదీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు
- ఆటోలు నడుపుతూ ర్యాలీల్లో ఎమ్మెల్యేలు.. అధికారులు



వేమూరులో ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా జిల్లాలో 6,859 మంది ఆటో డ్రైవర్లకు రూ.10.28 కోట్ల లబ్ధి చేకూరింది. స్త్రీశక్తి పథకం సూపర్ హిట్ కావడంతో.. ఆటో డ్రైవర్లకు ఆదా యం తగ్గింది. వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని కూటమి ప్రభుత్వం శనివారం ప్రారంభిం చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు బటన్ నొక్కిన వెనువెంటనే ఒకేసారి ఆటోవాలల మొబైల్స్ మోగాయి. వారి ఖాతాలకు రూ.15 వేలు జమైనట్లు సమాచారం వచ్చింది. దీంతో ఆటోవా లాలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. జిల్లా అంతటా పం డుగ వాతావరణంలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారం భించగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కోలాహలంగా ఎమ్మె ల్యేలు, కూటమి నేతలు, అధికారులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డ్రైవర్లు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి విజయవాడలో ఈ పథక ప్రారంభోత్స కార్య క్రమాన్ని ఎల్‌ఈడీ తెరల ద్వారా ఎక్కడికక్కడ నేతలు, అధికారులతో పాటు ఆటో డ్రైవర్లు వీక్షించారు. ఆటోలతో భారీ ర్యాలీలు నిర్వహించారు.

### నియోజకవర్గ కేంద్రాల్లో సందడి..

- జిల్లా స్థాయిలో అద్దంకిలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవం సందర్భంగా చేపట్టిన ర్యాలీని మంత్రి కొలుసు పార్థసారథి జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి ఆటో నడపగా వెనుక సీటులో కలెక్టర్ వినోద్‌కుమార్ కూర్చు న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ కూటమి ప్రభుత్వం సమానంగా చేస్తుందని తెలిపారు. ఆటో డ్రైవర్లకు పోలీసుల వేధింపులు ఉండవని, డ్రైవర్లకు ఇబ్బంది కలిగించే జీవోలను రద్దు చేస్తామని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్‌గా అమలు చేస్తుందని, వైసీపీ నేతల అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. అర్హత ఉండి నగదు జమ కాని వారు వివరాలు ఇస్తే వారికి పథకం వర్తింప చేస్తామని కలెక్టర్ తెలిపారు.
- బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, మోటారు వాహనాల తనిఖీ అధికారి రంగారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా చీలురోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు ఆటోలతో ర్యాలీ జరిగింది.
- వేమూరులో బస్టాండ్ సెంటర్ నుంచి ఆటోడ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆటో నడిపారు.
- చీరాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు.
- రేపల్లెలో ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆటోడ్రైవర్ల ర్యాలీ నిర్వహించారు.
- పర్చూరు పంచాయతీ కార్యాలయంలో టీడీపీ నేతలు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని డ్రైవర్లతో కలిసి ప్రారంభించారు.

## సూపర్ సేవింగ్స్‌పై విద్యార్థులకు తరగతులు

బాపట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో శనివారం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ మురళి కృష్ణతో కలిసి బాపట్ల, చీరాల, ట్రేడర్స్ అసోసియేషన్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో తరగతి గదుల కార్యక్రమాన్ని ఈ నెల 7న, బాపట్ల షాపింగ్ ఫెస్టివల్‌ను 19న నిర్వహించాలన్నారు. ఈ నెల 11 నుంచి 18 వరకు షాపింగ్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏ వస్తువుపై ఎంత ధర తగ్గిందనే వివరాలను వినియోగదారులకు వ్యాపారులు తెలియజేయాలన్నారు. ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని నోడల్ అధికారి యశ్వంత్‌ను ఆదేశించారు. సమస్యలు ఉంటే గ్రూప్ ద్వారా తెలియజేయాలని అసోసియేషన్ సభ్యులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఈవో ఎస్.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# డీఎల్‌డీవో ప్రక్షాళన

- డివిజన్ల వారీగా కార్యాలయాలు, సిబ్బంది కేటాయింపు
- పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు
- గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర దిశగా అడుగులు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బాపట్ల డివిజన్ డీఎల్‌డీవో కార్యాలయం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి):

వైసీపీ హయాంలో మొక్కుబడి తంతుగా ఏర్పాటు చేసిన విభాగాల్లో డీఎల్‌డీవో వ్యవస్థ ఒకటి. రెవెన్యూ డివిజన్‌ల వారీగా 2020లో డీఎల్‌డీవో(డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్)లను అప్పటి ప్రభుత్వం కొలువుదీర్చింది. గ్రామాలను ప్రగతి బాట పట్టించడంలో అత్యంత కీలకంగా వీరు వ్యవహరించనున్నారని ప్రచార ఆర్భాటానికి తెరతీసింది. కానీ, నాలుగేళ్ల పాలనలో కనీసం వారికి సొంత కార్యాలయాలు, సిబ్బందిని నియమించడం లేకపోగా.. కనీసం వారి విధులపై కూడా స్పష్టత లేకుండా వైసీపీ ప్రభుత్వం ఒక ప్రహసనంలా మార్చేసింది. కూటమి ప్రభుత్వం సదరు వ్యవస్థ ప్రక్షాళనపై దృష్టి పెట్టింది. దీనిలో భాగంగానే పంచాయతీరాజ్ అధికారులు గడచిన మూడు నెలలుగా డీఎల్‌డీవో అధికారులకు కేటాయించాల్సిన విధులపై స్పష్టతతో పాటు, జడ్పీ కార్యాలయాలతో వీరిని అనుసంధానం చేయడంపై కసరత్తు చేశారు. డీఎల్‌డీవోలకు ప్రత్యేకంగా కార్యాలయాలు ఏర్పాటు చేసి, సిబ్బందిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

### పూర్తి ప్రక్షాళన

బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల్లోని డీఎల్‌డీవో విభాగాలు సరికొత్తగా దర్శనమివ్వబోతున్నాయి. దాదాపు ప్రతి డివిజన్‌లోనూ డీఎల్‌డీవోల కోసం ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేశారు. బాపట్ల డీఎల్‌డీవో కార్యాలయం కోసం ఏజీ కళాశాల రోడ్డులోని పాత మీ-సేవ కార్యాలయ భవనాన్ని సిద్ధం చేశారు. కలెక్టరేట్‌లో నరసరావుపేట డీఎల్‌డీవో (మిగతా 7వ పేజీలో)

### జిల్లాల వారీగా డివిజన్లు

బాపట్ల జిల్లాలో బాపట్ల, చీరాల, రేపల్లె, పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి, నరసరావుపేట, గురజాల, గుంటూరు జిల్లాలో తెనాలి, గుంటూరు డివిజన్లకు డీఎల్‌డీవోల నియామకం గత ప్రభుత్వ హయాంలోనే జరిగింది. డివిజన్ స్థాయిలో పంచాయతీరాజ్ పరిధిలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, జడ్పీ నిధులను సమర్థంగా వినియోగించుకుని పల్లెలను అభివృద్ధి బాట పట్టించడం డీఎల్‌డీఓ విధులు. డ్వామా వంటి కీలక విభాగాలతో సమన్వయం చేసుకుని మెరుగైన ఫలితాలు చూపెట్టడం వారి విధుల్లో కీలకం. కానీ, వైసీపీ ప్రభుత్వం వారిని కేవలం అలం కారప్రాయంగా మార్చేసి.. నియామకాల ఉద్దేశాన్నే దాదాపుగా నీరుగార్చేసింది. ఒక్క డివిజన్‌లో కూడా ప్రత్యేక కార్యాలయం అన్న ఊసే లేకుండా చేసింది. ఎంపీడీవో కార్యాలయాల్లో నామమాత్రంగా డీఎల్‌డీవోలకు ఓ గది కేటాయించి.. మమ అనిపించింది.

## సీనరేజ్ వసూళ్లలో ఇబ్బంది పెడితే సహించం

▸▸ గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానుల సంఘం హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానుల సంఘం అధ్యక్షుడు మస్తానయ్య

బల్లికురవ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రానైట్ పరిశ్రమల నుంచి ఇష్టారీతిన సీనరే జ్ వసూళ్లు చేపడితే సహించేది లేదని అవసరమైతే ఆందోళనకు దిగుతామని గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానుల సంఘం మండల అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య హెచ్చ రించారు. శనివారం వేమవరంలో జరిగిన గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానుల సమావే శంలో ఆయన మాట్లాడారు. గుంటూరు జిల్లాలో మాదిరిగా ఇక్కడ కూడా ఏఎంఆర్ కంపెనీ సీనరేజ్ వసూళ్లు చేపడితే పరి శ్రమలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. నిర సనగా ఫ్యాక్టరీలు మూత వేయాలని కొంద రు నిర్ణయించగా, అసలు సీనరేజ్ ఎలా వసూలు చేస్తారో వేచి చూద్దామని మరి కొందరు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సీనరేజ్ వసూళ్ల తీరు చూసి తదుపరి ఆం దోళనలు చేపట్టాలని సమావేశంలో యజమానులు నిర్ణయించారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు సుధాకర్, శ్రీనాథ్, వేణు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### చెక్‌పోస్టుల ఏర్పాటులో ఏఎంఆర్ కంపెనీ

క్వారీలు, ఫ్యాక్టరీలు ఉన్న ప్రాంతాలలో ఏఎంఆర్ కంపెనీ నిర్వాహకులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. నగదు వసూళ్లకు సంబంధించి ఎక్కడికక్కడ సిబ్బందిని కూడా నియమించారు. రెండు మూడు రోజుల్లో సీనరేజ్ వసూలు చేయాలని కంపెనీ నిర్వాహకులు నిర్ణయించి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే వసూళ్లలో తమకు ఇబ్బంది కలిగితే స్వచ్ఛందంగా పరిశ్రమలను మూత వేసి నిరసన చేపట్టేందుకు ఫ్యాక్టరీల యజమానులు నిర్ణయించుకున్నారు. అలానే సమస్యలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకు వెళ్లాలని వారు నిర్ణయించుకున్నారు.


# కాలుష్యం.. కాటేస్తోంది

సండే స్పెషల్

పొగ చూరిన గాలి.. రణగొణ ధ్వనులతో పాటు ఆహారం, నీరు, భూమి, దేహం అంతటా కాలుష్యమే. స్వచ్ఛమైన గాలి ఇటు గుంటూరు నగరం నుంచి మారుమూల పల్లె వరకు ఎక్కడా అందడంలేదు. దుమ్ము, ధూళి, దుర్వాసనతో కూడిన గాలి అంతటా నిండిపోయింది. రవాణా, గృహ నిర్మాణాలు, పరిశ్రమల కార్యకలాపాలతో అటు వాయు, ఇటు ధ్వని కాలుష్యాలు ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి. కాలుష్యం కాటేస్తున్నా ప్రజలు నిర్లక్ష్యం వీడటంలేదు. ప్రమాదం ముంచుకువస్తోంది.. జాగ్రత్త అని పర్యావరణవేత్తలు, ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా.. నా ఒక్కడితో ఏమవు తోంది.. నేనొక్కడినే మారాలా.. అనే ధోరణితో ఇటు ప్రజలు, లాభార్జన యావలో వ్యాపారులు కాలు ష్యాలను నానాటికీ పెంచుకుంటూ వెళ్తున్నారు. వాయు, ప్లాస్టిక్ కాలుష్యాలతో క్యాన్సర్ తదితర ప్రాణాంతక జబ్బులు ఇప్పటికే పెరిగిపోయాయి. కాలుష్యాలతో డేంజర్ జోన్‌లోకి వెళ్లిన ఢిల్లీలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాని పరిస్థితులు నెలకొన్నాయని తెలిసి కూడా ప్రజలు నిర్లక్ష్యం వీడ టంలేదు. ఇప్పటికైనా కళ్లు తెరిచి కాలుష్య కారకా లను కట్టడి చేసి, పర్యావరణాన్ని సంరక్షించడంలో మనవంతుగా ఎవరికివారు కలిసికట్టుగా కృషి చేయకపోతే భావితరాలకు తీరని అన్యాయం చేసిన వారమవుతాం.

వివరాలు 7లో..

- ముంచుకు వస్తోన్న ముప్పు
- ప్రమాదం అంటున్నా ప్రజల్లో నిర్లక్ష్యం
- ఢిల్లీ పరిస్థితులను చూసి మేల్కొని జనం
- ప్రభుత్వ కృషికి ప్రజా సహకారం ఉంటేనే కట్టడి





ట్రెండ్



## మా జీవితం మా హక్కు

**కృత్రిమ మేథస్సు, సామాజిక మాధ్యమాలు విషపూరిత సమ్మేళనంగా మారిపోయాయి. మరీ ముఖ్యంగా కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు, సంస్థలు పేరు కోసం, విక్రయాల కోసం ప్రముఖుల స్వరాలు, ఆహార్యాలను అనుకరించే పోకడను అనుసరిస్తున్నారు. ఈ పోకడ నెటిజన్లను అలరిస్తున్నా, నటులను మాత్రం ఒకింత అసహనానికి గురి చేస్తోంది. కాబట్టే తాజాగా కొందరు ప్రముఖులు వారి వ్యక్తిగత హోదానూ, హుందాతనాన్నీ పరిరక్షించుకోవడం కోసం కోర్టుల ద్వారా 'పర్సనాలిటీ రైట్స్'ను పొందుతున్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం!**

### ఐశ్వర్య దంపతులు సైతం

2024 మేలో, కొన్ని సంస్థలు జాకీ ష్రాఫ్ ఫొటోలను వాడుకుంటూ, అనధికారిక వస్తువుల అమ్మకాలు, వక్రీకరించిన వీడియోలతో వాణిజ్య లాభాలను ఆర్జిస్తున్నట్టు గుర్తించిన న్యాయస్థానం బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్ వ్యక్తిత్వ హక్కులకు కూడా రక్షణ కల్పించింది. అలాగే అనిల్ కపూర్ పేరు, ఫొటో, స్వరాలతో పాటు ఆయన సుప్రసిద్ధ క్యాచ్‌ఫ్రేజ్ 'ఝకాస్' అనే మాటను కూడా వినియోగించడానికి వీల్లేకుండా వ్యక్తిత్వ హక్కుల రక్షణను అనుమతించింది. అలాగే 2022 నవంబరులో హైకోర్టు అమితాబ్ బచ్చన్ వ్యక్తిత్వ, ప్రచార హక్కులు ఉల్లంఘనకు లోను కాకుండా రక్షణ కల్పించింది. గత సెప్టెంబరులో ప్రపంచసుందరి, బాలీవుడ్ నటి ఐశ్వర్యా రాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్‌లతో పాటు నిర్మాత కరణ్ జోహార్‌ల వ్యక్తిత్వం, ప్రచార హక్కులకు కూడా రక్షణ కల్పించడం విశేషం. కరణ్ జోహార్ విషయంలో, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, పిన్‌ట్రెస్ట్, యూట్యూబ్‌లతో సహా వివిధ సామాజిక మాధ్యమాల వేదికల నుంచి అశ్లీల మీమ్స్, పోస్ట్‌లను తొలగించాలని కోర్టు ఆదేశించింది. అటువంటి కంటెంట్‌ను సృష్టించడం కోసం ఒక ప్రముఖుడి వ్యక్తిత్వాన్ని అనధికారికంగా ఉపయోగించడం వల్ల ఆ ప్రముఖుడి పేరు ప్రతిష్ఠలు దెబ్బతిన్నట్టు పేర్కొంది.

### మధుర గాయని కూడా...



ప్రముఖ హిందీ గాయని ఆశాభోంస్లే, కృత్రిమ మేథస్సు సహాయంతో తన స్వరాన్ని దుర్వినియోగపరుస్తున్న ఎఐ కంపెనీ మింక్ ఇంక్‌తో సహా అనేక సంస్థలకు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించారు. దాంతో ముందస్తు అనుమతి లేకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేదికలు, ఇ కామర్స్ సైట్‌లు, స్వతంత్ర విక్రేతలు ఆశాభోంస్లే స్వరాన్ని క్లోనింగ్ చేయడం లేదా ఆమె చిత్రాలు, పోలికలు, ఇతర వ్యక్తిత్వ లక్షణాలు దుర్వినియోగం కాకుండా బోంబే హైకోర్టు తాత్కాలిక రక్షణ కల్పించింది. డిజిటల్ యుగంలో ప్రముఖుల హక్కులను కాపాడే క్రమంలో న్యాయస్థానం ఇచ్చిన ఈ ఉత్తర్వు ప్రస్తుతం ఎంతో కీలకంగా మారింది.

### నటుడు నాగార్జున కూడా...

పేరు, స్వరం, ఇమేజ్.. ఏ నటుడికైనా ఇవెంతో ముఖ్యం. వీటిని ఏ కారణంగా దుర్వినియోగపరిచినా ఏ నటులూ ఉపేక్షించరు. వెంటనే కోర్టును ఆశ్రయించి, వ్యక్తిత్వ హక్కులను పొందే ప్రయత్నం చేస్తారు. నటుడు నాగార్జున ఇదే చేశారు. తాజాగా తన వ్యక్తిత్వ హక్కులకు రక్షణ కల్పించాలంటూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించి, అనుమతి పొందారు. అక్రమ వాణిజ్య ప్రయోజనాల కోసం వస్తువులను విక్రయించడం కోసం తన వ్యక్తిత్వాన్ని దుర్వినియోగం చేస్తున్నట్టు, తన ఫొటోలను అశ్లీల ఫొటోలతో మార్ఫింగ్ చేస్తున్నట్టు, యూట్యూబ్‌లో వీడియోలు సృష్టించడం ద్వారా, కృత్రిమ మేథస్సు సహాయంతో తనను ఉగ్రవాద సంస్థలతో, జూదంతో అనుసంధానిస్తున్నట్టు నాగార్జున తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. ఒక ప్రముఖ వ్యక్తి ఇమేజ్‌ను తప్పుదారి పట్టిస్తూ, అనుచితమైన, అవమానకరమైన మార్గాల్లో వారి ప్రవర్తననూ, ఆహార్యాన్నీ అనుకరిస్తూ ప్రతిష్ఠకు భంగం కలిగించినప్పుడు, వాళ్ల గుడ్‌విల్ దెబ్బ తింటుందని పేర్కొంటూ, ఢిల్లీ హైకోర్టు, నటుడు అక్కినేని నాగార్జున వ్యక్తిత్వం, ప్రచార హక్కులను కాపాడుతూనే ఆయన ప్రమేయం లేకుండా, పేరునూ, ఇమేజ్‌నూ, స్వరాన్నీ వాణిజ్యపరంగా ఉపయోగించకుండా కట్టడి విధించింది.



సండే సెలబ్రిటీ



**దక్షిణాది, హిందీ సినిమాల ద్వారా ప్రేక్షకులపై తనదైన ముద్ర వేసిన హీరోయిన్ రాశీ ఖన్నా, తాజాగా ఆమె నటించిన 'తెలుసు కదా' సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆమెను 'నవ్య' పలకరించింది.**

## అలాగైతే పాతబడిపోతాం...

**'తెలుసు కదా' టీజర్‌కు మంచి స్పందన వచ్చింది కదా... ఎలా అనిపిస్తోంది?**

చాలా ఆనందంగా అనిపిస్తోంది. సినిమాను బాగా ప్రమోట్ చేస్తున్నాం. చాలా కాలం తర్వాత నేను చేస్తున్న తెలుగు సినిమా ఇది. కాబట్టి చాలా ఎక్సైటింగ్‌గా ఉంది. నాకు హైదరాబాద్‌లో ఇల్లు ఉంది. వచ్చిపోతూ ఉంటాను. ఇక్కడ షూటింగ్ జరుగుతూ ఉంటే పుట్టింటికి వచ్చినట్లు అనిపిస్తోంది.

**మీరు అనర్గళంగా మంచి తెలుగు మాట్లాడుతున్నారు... ప్రాక్టీస్ చేశారా?**

చాలాకాలంగా తెలుగు సినిమాలు చేస్తున్నాను కదా! తెలుగు వచ్చేసింది. నాకు తెలుగే కాదు... తమిళం, హిందీ కూడా బాగా వచ్చు. ప్రేక్షకులతో నేరుగా కనెక్ట్ కావటానికి భాష చాలా ప్రముఖమైన పాత్ర పోషిస్తుంది. అంతేకాదు... ఇది ఆయా భాషల ప్రేక్షకులకు నేను ఇచ్చే కనీస గౌరవం.

> నా తల్లితండ్రులు, మా అన్నయ్య, ఇద్దరు స్నేహితులు వీరందరూ నాకు మంచి సపోర్ట్. నాకు ఏ చిన్న సమస్య వచ్చినా వాళ్లతో చెబుతా!

**మీరు హిందీ ప్రాజెక్టుల్లో కూడా నటించారు కదా... బాలీవుడ్‌కు, టాలీవుడ్‌కు ఉన్న తేడా ఏమిటి?**



టాలీవుడ్‌లో హీరోయిన్లకు చాలా గౌరవం లభిస్తుంది. చాలా ఆదరంగా చూస్తారు. పైగా కాల్షీట్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల దాకానే ఉంటుంది. బాలీవుడ్‌లో కానీ, తమిళ పరిశ్రమలో కానీ కాల్షీట్ పన్నెండు గంటలు ఉంటుంది. అందువల్ల ఎక్కువగా అలసిపోతాం. అంతేకాకుండా ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పాలి. తెలుగు ప్రేక్షకులకు నా పట్ల అభిమానం ఎక్కువ. నేను ఇతర భాషల్లో చేసిన సినిమాలను కూడా వారు ఆదరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తూ ఉంటారు.

> నేను భవిష్యత్తు గురించి పెద్దగా ఆలోచించను. ఎందుకంటే భవిష్యత్తులో ఏం జరుగుతుందో మనకు తెలియదు. చిన్నప్పుడు నేను ఐఏఎస్ ఆఫీసర్ కావాలనుకొనేదాన్ని. అనుకోకుండా హీరోయిన్ అయ్యా. ఇలా మనం అనుకున్నవన్నీ కావు.

**బాలీవుడ్‌లో దక్షిణాది నటీనటుల పట్ల వివక్ష ఉందని విమర్శలు వినిపిస్తూ ఉంటాయి...**

నాకు అలాంటి ఫీలింగ్ ఎప్పుడూ రాలేదు. అంతేకాదు, ఓటీటీ వచ్చిన తరువాత భాషపరమైన సమస్యలు తొలగిపోయాయి. ఇక్కడ హిందీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు చూస్తున్నారు. అక్కడ దక్షిణాది సినిమాలు చూస్తున్నారు. ఓటీటీలు వచ్చిన తర్వాత మంచి నటులకు అన్ని భాషల్లోను అవకాశాలు లభిస్తున్నాయి.

**నటనపై మీ అభిప్రాయమేమిటి?**

నటనను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ఉండాలి. నేను సినిమా రంగానికి వచ్చినప్పుడు నాకు ఏదీ తెలియదు. మనసుకు ఎలా అనిపిస్తే అలా నటించేదాన్ని. ఆ తర్వాత నటనకు కొన్ని టెక్నిక్స్ ఉంటాయని తెలిసింది. పుస్తకాలు చదవటం మొదలుపెట్టా. వీడియోలు చూసేదాన్ని. ముంబాయిలో నాటక రంగంలో పనిచేశా. ఎప్పటికప్పుడు నేర్చుకోపోతే ప్రేక్షకులకు బోర్ కొడుతుంది. మనం పాతపడిపోతాం!

**మీరు స్క్రిప్ట్‌లు ఎలా ఎంపిక చేసుకుంటారు?**

> ఒక నటిగా నాకు ఎప్పుడూ అభద్రతా భావం లేదు. నన్ను నేను ఎవ్వరితోను పోల్చుకోను. ప్రతి వ్యక్తికి తనదైన జర్నీ ఉంటుంది.

నేను చాలా జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటా. నా పాత్ర ఎలా ఉందనే విషయంపైనే ఎక్కువ దృష్టి పెడతా! కొన్నిసార్లు డైరక్టర్లు వచ్చి కథలు చెబుతారు. వాళ్ల దగ్గర స్క్రిప్ట్ ఉండదు. అలాంటప్పుడు చాలా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు ఇతర కారణాల వల్ల కూడా ప్రాజెక్టులు ఓకే చేస్తా. కొందరు డైరక్టర్లకు మంచి దార్శనికత ఉంటుంది. అలాంటప్పుడు ఎలాంటి సమస్య ఉండదు. వారు చెప్పినట్లు చేసేస్తాను. కొందరు వచ్చి సలహాలు అడుగుతారు. నాకు తెలిసినంత చెబుతాను.

**మీకు ఏ తరహా పాత్రలు చేయాలని ఉంది?**

నాకు హారర్ ఫిల్మ్ చేయాలని ఉంది. ఎందుకంటే నాకు హారర్ సినిమాలంటే ఇష్టం. మైథాలజీ, యాక్షన్ ఫిల్మ్స్ కూడా చేయాలని ఉంది.

> నాకు ఓషో అన్నా, బ్రహ్మకుమారిల మార్గమన్నా ఇష్టం. ఆధ్యాత్మికతపై నాకు అవగాహన ఉంది. నేను ఈ పరిశ్రమలో నెగ్గుకురావటానికి అది కూడా ఒక కారణం. నేను ఏ పనిచేసినా నిబద్ధతతో చేస్తా. అయితే ఫలితాలు నా చేతిలో ఉండవనే విషయం కూడా నాకు తెలుసు.

**మీరు సినిమాలూ చేశారు, వెబ్ సిరీస్‌లూ చేశారు. రెండింటి మధ్యా తేడా ఏమిటి?**

కొంత తేడా ఉంది. వెబ్ సిరీస్‌లలో పాత్రల్లో అనేక కోణాలు ఉంటాయి. వాటిని చూపించటానికి ఎక్కువ సమయం ఉంటుంది. సినిమాల్లో అంత సమయం దొరకదు. అయితే నాకు సినిమాలంటేనే ఇష్టం.

• సీవీఎల్ఎన్ ప్రసాద్

## అమ్మో ఐ బొమ్మ


ప్రపంచంలో సినిమాను ప్రేమించే ప్రేక్షకులు ఉన్నంత కాలం, పైరసీ అనే భూతం వెంటాడుతూనే ఉంటుంది. ముఖ్యంగా తెలుగు సినీ పరిశ్రమను వణికిస్తున్న అలాంటి పైరసీ వెబ్‌సైట్లలో 'ఐ బొమ్మ' ఒకటి. ఈ పేరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కొత్త సినిమా థియేటర్లలో విడుదలైన కొద్ది గంటల్లోనే, లేదా ఓటీటీలోకి వచ్చిన మరుక్షణమే హై - క్వాలిటీ ప్రింట్‌తో ఈ సైట్‌లో ఉచితంగా అందుబాటులోకి వస్తోంది. అయితే ఈ ఉచిత వినోదం తెలుగు సినిమా నిర్మాతలకు రూ. వేల కోట్ల నష్టం తెస్తోంది.

### పైరసీ మాఫియా

'మూవీ రూల్స్, ఐ బొమ్మ లాంటి సైట్స్ కేవలం సినిమాలను అప్‌లోడ్ చేసే వేదికలు మాత్రమే కాదు. దీని వెనుక ఒక పకడ్బందీ వ్యవస్థ ఉంది. అంతర్జాతీయ నెట్‌వర్క్ పనిచేస్తోంద'ని సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు. పైరసీ వల్ల తెలుగు సినీ పరిశ్రమకు వేల కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. ఒక్క 2024లోనే పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు రూ. 3700 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని మాజీ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

### చిన్న సినిమాల పాలిట విలన్

భారీ బడ్జెట్ చిత్రాలు, పాన్ ఇండియా చిత్రాలకు ఓటీటీ, శాటిలైట్ హక్కుల ద్వారా కొంతమేర నష్టం తగ్గినా, పైరసీ వల్ల అత్యధికంగా నష్టపోతున్నది మాత్రం చిన్న సినిమాలే. పలు సందర్భాల్లో చిన్న నిర్మాతలు, దర్శకులు వెలిబుచ్చిన ఆవేదన దీనికి అద్దం పడుతోంది. 'మా కలలను, మా పెట్టుబడినీ పైరసీ చంపేస్తోంది. మా పెట్టుబడిలో ఒక్క పైసా కూడా తిరిగి రావడం లేదు. ఇది ఇలాగే కొనసాగుతూ ఉంటే మరో సినిమా ఎలా తీయగలం' అని చిన్న నిర్మాతలు, దర్శకులు ప్రశ్నిస్తున్నారు. థియేటర్ల ద్వారా పెట్టుబడిలో కొంతైనా రాబట్టుకోవాలని చూసే చిన్న నిర్మాతల ఆశలపై ఐ బొమ్మ నీళ్లు చల్లుతోందనడంలో సందేహం లేదు. అలాగే పైరసీ అనేది థియేటర్ల ఆదాయంతో పాటు ఓటీటీ రెవెన్యూను సైతం దెబ్బతీస్తోంది. థియేటర్లలో విడుదలతో పాటు ఓటీటీల ఆదాయానికి ఐ బొమ్మ లాంటి సైట్లు గండికొడుతున్నాయి.




### పోలీసులకు సవాల్

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఐ బొమ్మతో సహా 65కు పైగా పైరసీ వెబ్‌సైట్లపై దర్యాప్తును ముమ్మరం చేశారు. ఐ బొమ్మపై దృష్టి సారించిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ నెట్‌వర్క్‌లో భాగమైన కొందరు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. దాని నిర్వాహకులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ పైరసీ రాకెట్ హైదరాబాద్‌తో పాటు దుబాయ్, నెదర్లాండ్ వంటి విదేశీ ప్రాంతాల నుంచి పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పైరసీముఠా కొన్ని ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, రికార్డింగ్, ఎడిటింగ్, అప్‌లోడింగ్, మానిటైజేషన్ చేస్తున్నట్లు వెల్లడించారు.

### ఛేజింగ్ గేమ్

ఐ బొమ్మ లాంటి పైరసీ సైట్లు తమ డొమైన్లను తరచూ మార్చడం, సర్వర్లు విదేశాల్లో ఉండడం వల్ల వాటిని శాశ్వతంగా మూసివేయడం పోలీసులకు, పైరసీ సెల్‌లకు పెద్ద సవాల్‌గా మారింది. ఒక డొమైన్‌ను బ్లాక్ చేస్తే కొద్ది రోజుల్లోనే అది కొత్త పేరుతో కొత్త లింక్‌తో మళ్లీ ప్రత్యక్షమవుతోంది. ఇంటర్నెట్ ప్రపంచంలో ఇదొక అంతుచిక్కని 'ఛేజింగ్ గేమ్'గా మారిపోయింది.

### పరిష్కారం ప్రేక్షకులు చేతుల్లోనే!

పైరసీని పూర్తిగా రూపుమాపడం కష్టమే అయినా, సినీ పరిశ్రమ, ప్రభుత్వం, ప్రేక్షకులు కలసి పోరాడాల్సిన అవసరం ఉంది. అయితే ముఖ్యంగా మారాల్సింది ప్రేక్షకులే. పైరసీ లింక్‌లను ప్రోత్సహించకుండా, నాణ్యమైన వినోదం కావాలంటే థియేటర్లలో చూడడం, చట్టబద్ధమైన ఓటీటీ వేదికలను ఆదరించడం ఒక్కటే ఈ భూతం నుంచి తెలుగు సినిమాను రక్షించే మార్గం. వేల మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల కష్టం, కలలకు ప్రతిరూపమైన సినిమాను పైరసీ కోరల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.







### ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

| ఓటీటీ వేదిక | సినిమా/సిరీస్ | విడుదల తేదీ |
|---|---|---|
| నెట్‌ఫ్లిక్స్ | | |
| ట్రూ హంటింగ్ | వెబ్‌సిరీస్ | అక్టోబర్ 06 |
| వార్ 2 | హిందీ చిత్రం | అక్టోబర్ 09 |
| ది ఉమన్ ఇన్ కేబిన్ | హాలీవుడ్ మూవీ | అక్టోబర్ 09 |
| కురుక్షేత్ర | హిందీ సిరీస్ | అక్టోబర్ 10 |
| అమెజాన్ ప్రైమ్ | | |
| మెయింటనెన్స్ రిక్వైర్డ్ | ఒరిజినల్ మూవీ | అక్టోబర్ 08 |
| జాన్ కేండీ | డాక్యూ మూవీ | అక్టోబర్ 10 |
| జియో హాట్‌స్టార్ | | |
| మిరాయ్ | తెలుగు చిత్రం | అక్టోబర్ 10 |
| సెర్చ్: ది నైనా మర్డర్ కేస్ | హిందీ సిరీస్ | అక్టోబర్ 10 |

## రంగురంగుల గాజులతో రమ్యంగా..

**ఆభరణాలన్నింటిలో గాజులకు ప్రత్యేక స్థానం ఇస్తుంటారు మహిళలు. ఎన్ని నగలు పెట్టుకున్నా.. అందమైన గాజులు వేసుకోకపోతే అలంకరణ పూర్తికానట్టే! ఒకప్పుడు.. పెళ్లయిన మహిళలు చేతినిండా మట్టిగాజులు వేసుకునేవారు. యువతులు రంగురంగుల లక్క గాజులు, ప్లాస్టిక్ లేదా నైలాన్ గాజులు వేసుకునేవారు. క్రమంగా బ్లాక్ మెటల్, వైట్ మెటల్ బ్యాంగిల్స్ వచ్చేశాయి. ఇవి కాలేజీ యువతులను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఇక బంగారు గాజులు ఎప్పటికీ ప్రత్యేకమే. వాటిమీద కెంపులు, పచ్చలు, వజ్రాలు, ముత్యాలు, నీలాలు పొదిగి ఎన్నో అద్భుతమైన డిజైన్లను అందుబాటులోకి తెస్తున్నారు. వీటిని కేవలం పండుగలు, వివాహాది శుభకార్యాలకు మాత్రమే పరిమితం చేస్తున్నారు మహిళలు. రోజువారీ వేసుకోవడానికి వీలుగా మారుతున్న పోకడలకు అనుగుణంగా రకరకాల రాళ్ల గాజులు, థ్రెడ్ బ్యాంగిల్స్ అందుబాటులోకి వచ్చేశాయి. సీజెడ్, టోరమలీన్, టోపాజ్ లాంటి మామూలు రాళ్లతో డిజైన్ చేసిన గాజులను మహిళలు ఎక్కువగా ఆదరిస్తున్నారు. డ్రెస్‌కు మ్యాచ్ అయ్యేలా రంగుల దారాలు చుట్టిన గాజులు కూడా యువతులను ఆకర్షిస్తున్నాయి. కాలేజీకైనా కార్యాలయానికైనా వెళ్లేటప్పుడు చేతికి ఒక్క గాజు వేసుకుంటే చాలనుకుంటున్నారు. అంతలా మహిళల మనసు దోచుకున్న రంగురంగుల గాజులపై ఓ లుక్కేద్దామా...**





### దారాల గాజులు

ప్లాస్టిక్, లేదా మెటల్ బ్యాంగిల్స్‌కు రంగురంగుల పట్టుదారాలను ఒక క్రమంలో చుట్టి కొనలను గమ్‌తో అంటిస్తారు. రెండు లేదా మూడు రంగుల దారాలను అందమైన డిజైన్ ప్రకారం చుట్టి తయారుచేసిన గాజులు గ్రాండ్‌గా కనిపిస్తాయి. వీటి మీద రంగురంగుల కుందనాలు, రాళ్లు, ముత్యాలు, బీడ్స్ కూడా అతికిస్తుంటారు. మువ్వలు వేలాడదీస్తుంటారు. సన్నగా, వెడల్పుగా లేదంటే లావుగా ఇలా ఏ ఆకారంలో కావాలంటే అలా ఇంట్లోనే దారాల గాజులు తయారు చేసుకోవచ్చు. గోట్స్, సైడ్ బ్యాంగిల్స్ మాదిరిగా డిజైన్ చేసుకుని చేతులకు వేసుకుంటే నలుగురిలో ప్రత్యేకంగా కనిపిస్తారు. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం రంగుల దారాలతో లావుపాటి గాజులు సిద్ధం చేసుకుంటే రోజువారీ వేసుకోవడానికి బాగుంటాయి.



### సీజెడ్ గాజులు

వజ్రాలకు ప్రత్యామ్నాయంగా సీజెడ్స్ ఉపయోగించి తయారుచేసే రాళ్ల గాజులను యువతులు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం వివిధ రంగుల్లో సీజెడ్స్ లభ్యమవుతున్నాయి. ఒక గ్రాము బంగారం లేదా వెండి ప్లేటింగ్‌తో పలు డిజైన్లలో రంగురంగుల సీజెడ్‌లను కూర్చి గాజులు రూపొందిస్తున్నారు. సింగిల్ లైన్, మల్టిపుల్ లైన్స్ బ్రేస్‌లెట్ స్టయిల్ గాజులు అందుబాటులో ఉన్నాయి. వజ్రాలను పోలిన కటింగ్‌తో తళతళలాడే సీజెడ్ గాజులు... సంప్రదాయ దుస్తులతోపాటు మోడరన్ డ్రెస్‌ల మీద కూడా చక్కగా నప్పుతాయి.



### టోరమలీన్ గాజులు

టోరమలీన్ రాళ్లు పొదిగిన గాజులు ప్రత్యేకంగా కనిపిస్తాయి. విభిన్నమైన కటింగ్ విధానం వల్ల ఈ రాళ్లు నలువైపులా కాంతులు విరజిమ్ముతుంటాయి. గులాబీ, ఎరుపు, ఆకుపచ్చ, నీలం, నలుపు, గోధుమ రంగుల్లో లభించే టోరమలీన్ రాళ్ల గాజులను మహిళలు ఇష్టంగా కొనుగోలు చేస్తున్నారు. పట్టుచీరలు లేదా భారీ ఎంబ్రాయిడరీ వర్క్‌లతో నిండిన లెహంగాల మీద ఇవి ఆకర్షణీయంగా కనిపిస్తాయి. రోజువారీ వేసుకోవడానికి కూడా సౌకర్యవంతంగా ఉంటాయి.



### టోపాజ్ గాజులు

రంగురంగుల టోపాజ్ రాళ్లను కూర్చి రూపొందించిన గాజులు కూడా మహిళలను ఆకట్టుకుంటున్నాయి. లక్క, ప్లాస్టిక్, మెటల్ గాజుల మీద పలు ఆకారాల్లో ఉన్న టోపాజ్ రాళ్లను అతికిస్తారు. నీలం, గులాబీ, ఆకుపచ్చ, పసుపు రంగుల్లో చిన్న, పెద్ద సైజుల్లో ఉన్న టోపాజ్ రాళ్లతో చాలా రిచ్‌గా కనిపిస్తాయి ఈ గాజులు. వెడల్పుగా గోట్ మాదిరి కనిపించే ఈ గాజులను చేతికి ఒక్కటి వేసుకున్నా గ్రాండ్‌గా ఉంటుంది.

## ఉపాధ్యాయ శిక్షణ తరగతులను పరిశీలించిన జేడీ



శిక్షణ తరగతుల్ని పరిశీలిస్తున్న జేడీ శైలజ

గుంటూరు(విద్య),అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలో జరుగుతున్న పీజీటీ, టీజీటీల శిక్షణ తరగతుల్ని పాఠశాల విద్యాశాఖ జేడీ, రాష్ట్ర పరిశీలకులు పి.శైలజ శనివారం పరిశీలించారు. శిక్షణా తరగతుల్ని సద్వినియోగం చేసుకోవాలని నూతన ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాల అంటే తల్లిదండ్రులకు నమ్మకం కలిగే విధంగా కృషి చేయాలన్నారు. ఏడీ బీవీ రమణ, సెంటర్ ఇన్‌చార్జి, ఎంఈఓ ఎండి ఖాసిం, పి.సుధారాణి, ప్రధానోపాధ్యాయులు ఆర్.గోవిందరాజులు, వి.వెంకట్రావు, ఏఎంఓ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## పింఛను నగదు కోసం.. మామను చంపిన అల్లుడు

భట్టిప్రోలు (కొల్లూరు), అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న మేనమామను అల్లుడు కొట్టడంతో మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. సీఐ వీరాంజనేయులు వివరాల ప్రకారం... భట్టిప్రోలు అద్దేపల్లికి చెందిన కారుమూరి రాంబాబు (74) దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితం తెనాలిలోని వైద్యశాలకు తీసుకు వెళ్లగా వివిధ పరీక్షలు చేయించుకు రావాలని వైద్యులు సూచించారు. అయితే పరీక్షలు చేయించుకునేందుకు తగిన నగదు లేకపోవడంతో మందులు వరకు తీసుకుని తిరిగి ఇంటికి వచ్చాడు. అతని చిన్నల్లుడు (మేనల్లుడు)లోయ ఏసుబాబు మద్యానికి బానిసై.. మేనమామ వద్ద ఉన్న పింఛన్ సొమ్ము కోసం గొడవ పడుతూ ఉన్నాడు. ఈ క్రమంలో తెల్లవారుజామున అనారోగ్యంతో ఉన్న మేనమామను కొట్టడంతో అతను మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు. భార్య సీతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.



# కాలుష్యం.. కాటేస్తోంది

గుంటూరు(తూర్పు), అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కాలుష్యం కంటికి కనబడదు. కానీ పెనుభూతంలా మారి మనల్నే మింగేస్తుంది. కళ్లెదుట ఢిల్లీ ఓ ప్రత్యక్ష ఉదాహరణ. రాత్రికిరాత్రే ఢిల్లీ కాలుష్యం కోరల్లో చిక్కుకోలేదు. సరైన చర్యలు లేకపోవడం.. ప్రజల్లో నిర్లక్ష్యం.. వంటి కారణా లతో ఢిల్లీవాసులు ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నారు. ఢిల్లీ అంతటి పరిణామాలు ప్రస్తుతం జిల్లాలో కనిపించకపోయినా భవిష్య త్తులో ముప్పు ముంచుకువస్తోందని తెలుస్తోంది. గాలి కాలుష్యంతో పాటు ప్లాస్టిక్, ఈ-వ్యర్థాలు ఇటు మానవుల ఆరోగ్యం, అటు పర్యావరణానికి పెనుముప్పుగా మారుతు న్నాయి. ప్రస్తుతం పెరిగిపోతున్న క్యాన్సర్ తదితర జబ్బులే ఇందుకు ఉదాహరణగా కనిపిస్తున్నాయి. ఇష్టం వచ్చినట్లుగా వినియోగిస్తున్న ప్లాస్టిక్‌తో కాలుష్యం నానాటికీ పెరిగిపో తోంది. ప్లాస్టిక్ గాలిలో, నీటిలో, ఆహారంలో కలిసి ప్రాణాలను తీస్తోంది. అయినా ప్రజలు నిర్లక్ష్యం వీడటం లేదు. ప్రస్తుతం జిల్లాలో ఏడాదికి 7 శాతానికి పైగా ఈ-చె త్త వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. ఇది 16-20 శాతానికి పెరిగితే ఈ-స్క్రాప్ ఎమర్జెన్సీ ప్రకటించే అవకా శం ఉంటుంది. కాబట్టి దీనిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలుష్యం కట్టడికి ప్రభుత్వ యంత్రాంగం కృషితో పాటు, అదేస్థాయిలో ప్రజలు సహక రించాలి. లేకపోతే స్వచ్ఛత, కాలుష్యం వంటి విషయాల్లో పరిష్కారం దొరకదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

### ఈ- చెత్తతో.. ఎండలు మండే

ఎలక్ట్రానిక్ పరికరాల విని యోగం నానాటికీ పెరిగిపోతోంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో ఇళ్లలో చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎలక్ట్రానిక్ పరికరాలను ఇష్టారీతిన వినియోగిస్తున్నారు. చెడిపోయిన తర్వాత వాటిని చెత్తలో వేస్తున్నారు. దీంతో ఈ-చెత్త(ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలు) పెనుముప్పుగా మారుతోంది. ఇళ్లలో, రోడ్లపై, కాల్వల్లో, నదుల్లో, సముద్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలకు మించి ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఈ-చెత్తతో గతంలో కంటే ఈ ఏడాది వేసవిలో ఉష్ణోగ్రతలు రెండు శాతం మేర పెరగనున్నాయని వాతావరణ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ-చెత్త వ్యర్థాలపై అవగాహన, సైక్లింగ్ పరిశ్రమల స్థాపన వంటి విషయాలపై విజయవాడ, గుంటూరు నగరాల్లో అనేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా కార్యరూపం దాల్చలేదు.

### గుంటూరులో గాలి కాలుష్యం

దేశవ్యాప్తంగా అధికంగా కాలుష్యం నమోదయ్యే 132 నగరాల్లో గుంటూరు కూడా ఒకటి. పరిశ్రమలు, గృహ, శబ్ద కాలుష్యాలు పెద్దగా లేకపోయినా వాయు కాలుష్యం వల్లే ఈ జాబితాలో గుంటూరు చేరింది. కాలం చెల్లిన వాహనాలతో నగరానికి ఈ పరిస్థితి వచ్చిందని కేంద్ర కాలుష్య నియంత్రణ సంస్థ తన నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం గుంటూరులో వాయు కాలుష్యం 65-67 మైక్రోగ్రామ్స్ క్యూబిక్ క్యూడ్(ఎమ్‌జీ క్యూక్యూ)గా మధ్య నమోదవుతుంది. 60 ఎమ్‌జీ క్యూక్యూ కంటే తక్కువగా ఉంటే సాధారణస్థితి. అయితే 2015లో గుంటూరులో వాయు కాలుష్య శాతం 63 ఎమ్‌జీ క్యూక్యూగా నమోదైనట్లు గణంకాలు చెబుతున్నాయి. అప్పట్లో దీనిపై జిల్లా ఉన్నతాధికారులు అత్యవసర సమావేశం నిర్వహించి ఎట్టి పరిస్థితిల్లో 2019 నాటికి వాయు కాలుష్య శాతాన్ని 58 ఎమ్‌జీ క్యూకి తీసుకురావాలని ఆదేశాలు జారీచేశారు. కానీ అది నేటికి కార్యరూపం దాల్చలేదు.

### ఆరోగ్యంపై.. తీవ్ర ప్రభావం

- కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలతో జంతువులతో పాటు, మానవాళి ఆరోగ్యానికి పెను ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఊపిరితిత్తులతో పాటు ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుంది.
- ప్లాస్టిక్‌ను కాలిస్తే డయాక్సిన్, ఫ్యూరాన్ విషవాయువులు క్యాన్సర్‌ను కలగజేస్తాయి.
- రంగుల సంచుల తయారీలో వాడే సీసం, క్యాడ్మియం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సీసం పిల్లల పెరుగుదల, జ్ఞాపక శక్తిని హరిస్తోంది. క్యాడ్మియం కిడ్నీలను దెబ్బతీస్తుంది.
- ప్లాస్టిక్ కవర్లు, బాక్సుల్లో వేడి ఆహార పదార్థాలను నిల్వ చేస్తే ప్రమాదకరమైన ప్లాస్టిక్ గ్రాన్యుల్ పిగ్మంట్లు ఆయా పదార్థాల్లో కలసి క్యాన్సర్‌కు దారి తీస్తాయి.
- ప్లాస్టిక్ వ్యర్థాల పునర్ వినియోగ ప్రక్రియలో వెలువడే క్లోరినేటెడ్ హైడ్రోకార్బన్లు కేంద్రనాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయి.
- ఈ-చెత్త వల్ల మానవ ఎదుగుదల లోపాలు, బుద్ధిమాంద్యం, రోగనిరోధక వ్యవస్థను బలహీనం చేస్తోంది. గుండె, కిడ్నీలతో పాటు దేహంలోని కీలక అవయువాల పనితీరు దెబ్బతిస్తోంది.



## పోరాట వీరులు చర్మకారులు

● లిడ్ క్యాప్ వ్యవస్థాపక దినోత్సవంలో కేంద్ర మంత్రి పెమ్మసాని



కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి దుర్గేష్, వర్ల రామయ్య, పిల్లి మాణిక్యరావును గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు

గుంటూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): నిప్పుల డప్పులతో గుండెచప్పుడు వినిపించే పోరాట వీరులు చర్మకారులని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం లిడ్ క్యాప్(చర్మ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్) వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ నుంచి శిక్షణ పొందిన 300 మందికి సర్టిఫికెట్లను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ అందజేశారు. ఈ సందర్భంగా కృత్రిమ జ్ఞానం కన్నా, ప్రకృతి జ్ఞానం మెండుగా నింపుకున్న మాదిగ సోదర సోదరీమణులందరికి వందనాలంటూ.. మంత్రి పెమ్మసాని శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్‌గా పిల్లి మాణిక్యరావు ఏపీ లిడ్ క్యాప్‌కు పూర్తిగా న్యాయం చేస్తూ, చర్మకారులకు అండగా నిలుస్తున్నారన్నారు. అందులో భాగంగానే 300 మందికి శిక్షణ ఇస్తూ 150 మందికి ప్లేస్మెంట్లు కూడా అందించడం అభినందనీయమన్నారు. శిక్షణ ద్వారా మంచి ఉద్యోగాల్లో చేరడం ఒకటైతే.. అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగించుకొని, భారతీయ సంస్కృతిని అలవర్చుకొని మిషన్లతో పోటీ పడడం మరొకటి అన్నారు. ఇందులో ముఖ్యంగా క్వాంటిటీ కంటే క్వాలిటీకి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎన్ని వెరైటీలు అందుబాటులోకి తీసుకొస్తే.. అంతమంది ఆదరిస్తారన్నారు. జీవో నెంబరు 70 ద్వారా లోకల్ ప్రోడక్ట్‌లను తయారు చేసే అవకాశం కల్పిస్తున్నారన్నారు. వినియోగదారులకు ఏది కావాలో తెలుసుకొని తయారు చేయగలిగితే ప్రోడక్ట్‌కి డిమాండ్ పెరుగుతుందన్నారు. పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను అంది పుచ్చుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి , ఎండీ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ప్రసన్న వెంకటేష్ తదితరులున్నారు.

## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సూర్య కుమారి
● కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



ప్రసంగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సూర్యకుమారి

గుంటూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి నిబద్ధతతో కృషి చేస్తోందని రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధ సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం - 2025 రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామి , రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యలను సాధ్యమైనంత వరకు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతేడాది వరకు రాష్ట్రంలో 50 వరకు మాత్రమే ఉన్న వృద్ధాశ్రమాలను 84కు పెంచడం జరిగిందన్నారు. మరో 13 ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించామని తెలిపారు. బృందంగా ఏర్పడిన వృద్ధులకు చిన్నపాటి కార్యక్రమాల నిర్వహణకు రుణాలు సైతం మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ప్రతి జిల్లాలోనూ సీనియర్ సిటిజన్స్ భవనాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సిటిజన్ డిజిటల్ కార్డులు వాట్సాప్ ద్వారా అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఆసుపత్రిలోనూ ప్రత్యేకమైన వార్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు.

### వృద్ధుల సలహాలతో సమస్యలు పరిష్కారం

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా స్థానిక సమస్యలను వయోవృద్ధుల నుంచే ఎక్కువగా తెలుసుకుంటానన్నారు. వారికున్న అనుభవంతో అన్ని సమస్యలు పూర్తిగా తెలుస్తాయన్నారు. జీవితంలో గెలిచిన వారి సందేశాన్ని పిల్లలు స్ఫూర్తిగా తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం కల్పించడం జరిగిందన్నారు. సీనియర్ సిటిజన్స్ మానసిక ఆనందం కోసం డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల వార్డును మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లోని మహిళా పోలీసులు వయోవృద్ధుల రక్షణ బాధ్యతలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని, సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామన్నారు.

ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. మంచి మనసు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వృద్ధుల సంక్షేమానికి అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ.. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జి.ప్రకాష్ రెడ్డి, డీఆర్‌వో ఎన్ఎస్‌కే ఖాజావలి, ఏడీ దుర్గాబాయి, సంక్షేమ సంఘం నాయకులు కె.రామచంద్రరావు, పరమేశ్వరరెడ్డి, వేంకటేశ్వర రావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వృద్ధులు పాల్గొన్నారు.

## శింగరకొండ అభివృద్ధికి కృషి

● ప్రమాణ స్వీకారంలో ఛైర్మన్ చుండూరి

అద్దంకి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి):అందరి సహకారంతో శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ధర్మకర్తల మండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు తెలిపారు. ఛైర్మన్‌తో పాటు సభ్యులు నూతి లక్ష్మీప్రసాద్, ఆకుల కోటేశ్వరమ్మ, బత్తుల చంద్రశేఖర్, మద్దా సునీత, ఏల్చూరి వెంకటనారాయణమ్మ, ధూళిపాళ్ల వెంకటరత్నం, గొర్రెపాటి పద్మజ, అరబోలు నాగమ్మ, దేవరపల్లి సురేష్‌బాబు, కోనంకి సుబ్బారావు, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా కోట లక్ష్మీనారాయణల చేత ఈవో, అసిస్టెంట్ కమీష నర్ తిమ్మానాయుడు శనివారం ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి పాలకమండలి సభ్యులు తొలుత అద్దంకి నుంచి ర్యాలీగా శింగరకొండకు చేరుకున్నారు. 99 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం వద్ద, ప్రసన్నాంజనేయస్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగరకొండ లక్ష్మీనరశింహస్వామి దేవాలయం ఈఓ మద్దినేని శ్రీనివాసరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

### నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

### బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ (కిలో) | 139, 150, 157 |
| చికెన్ విత్ స్కిన్(కిలో) | 264.00 |
| చికెన్ స్కిన్ లెస్(కిలో) | 274.00 |

## శ్రీశైలం బోర్డు సభ్యుడిగా.. బోడేపూడి నియామకం అభినందనీయం

● డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యే కన్నా

గుంటూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఆలయ బోర్డు సభ్యుడిగా గుంటూరుకు చెందిన బోడేపూడి వెంకట సుబ్బారావు నియమితులు కావడం అభినందనీయమని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు. శనివారం గుంటూరులోని తన కార్యాలయానికి వచ్చిన రఘురామకృష్ణంరాజు, కన్నా లక్ష్మీనారాయణకు సుబ్బారావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైలం శివయ్య భక్తులకు సేవలు అందించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు సంపాదించాలని పేర్కొన్నారు. మారుతి సుబ్రమణ్యం, వాసిరెడ్డి రవిచంద్ర, గోనుగుంట్ల హనుమంతరావు, గోరంట్ల సాంబశివరావు, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, చలం, వజ్జా వీరాంజనేయులు, గంగినేని రామారావు, గంగినేని గురుస్వామి తదితరులు అభినందనలు తెలిపారు.



సుబ్బారావును అభినందిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు

## 'డీఎల్‌డీవో' ప్రక్షాళన!

(5వ పేజీ తరువాయి)

కార్యాలయం ముస్తాబైంది. ఒక్కో కార్యాలయంలో కనీసం 8 నుంచి 12 మంది వరకు సిబ్బంది విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక కార్యాలయాల మరమ్మతులు, ఫర్నీచర్, మౌలిక వసతుల కల్పనకు ఉమ్మడి జిల్లా జడ్పీ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు సమాచారం. పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి ఇటీవలే ప్రభుత్వం వివిధ విభాగాల అధికారుల హోదాపై స్పష్టత ఇస్తూ గెజిట్ కూడా విడుదల చేసింది. దానిలో డీఎల్‌పీవో, ఎంపీడీవోలుగా పనిచేస్తున్న వారు పదోన్నతిపై డీఎల్‌డీవోలు అవుతారని స్పష్టం చేసింది

### సమర్థవంతంగా వినియోగించుకోవడానికి...

డీఎల్‌డీవో వ్యవస్థను పటిష్ఠంగా తీర్చిదిద్ది.. డివిజన్ స్థాయిలో జరిగే ప్రతి పనిపై వారి పర్యవేక్షణ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఫలితాల విషయంలో కూడా వారినే జవాబుదారీ చేయడం వల్ల పల్లె పనుల్లో వేగం పెంచవచ్చనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఇందు కోసమే డివిజన్ స్థాయిలో రెవెన్యూ అధికారితో సమానంగా డీఎల్‌డీవోలకు కూడా ప్రత్యేక కార్యాలయం, సిబ్బందిని సమకూర్చి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది.

### ఉమ్మడి జిల్లాలు కేంద్రంగానే...

జిల్లాల పునర్విభజన జరిగి మూడేళ్లు దాటినా జడ్పీ విభాగం మాత్రం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికనే కొనసాగుతోంది. ప్రభుత్వం డీఎల్‌డీవోల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలనే నిర్ణయానికి వచ్చినప్పటికీ సత్వర నిర్ణయాల విషయంలో జడ్పీ సీఈవో ఆదేశాలే అంతిమం కానున్నాయి. నిధుల కేటాయింపు విషయంలో కొత్త జిల్లాల్లోని డివిజన్లకు కొన్ని చిక్కుముళ్లు ఎదురవు తున్నాయి. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత నివ్వడం వల్ల జిల్లాల వారీగా కొత్తగా కొలువుదీరే జడ్పీల్లో డీఎల్‌డీవోల ప్రాముఖ్యం మరింతగా పెరగనుంది.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

గుంటూరు(విద్య), అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కొండూరు శ్రీనివాసరాజు, బొనిగల హైమారావు అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని తెలిపారు. అందులో భాగంగా లాంగ్వేజ్ పండిట్ ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు.

# బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అండగా ఉంటా

● కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అన్నలాగా ఉంటానని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లోని న్యూవిసి హాలులో శనివారం ప్రధానమంత్రి కేర్ మిషన్ వాత్సల్య పథకం కింద కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలతో కలెక్టర్ ముఖాముఖి సమావేశం అయ్యారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొవిడ్ సమయంలో తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఆసరాగా ఉండటానికి కలెక్టర్‌లకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించి ఆరుగురు కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయారని చెప్పారు. ఆరుగురు పిల్లలు తిరుపతి, తెనాలి, కర్నూలు ప్రాంతాలలో చదువుకుంటున్నారని చెప్పారు. వారి బాధ్యతలు ప్రభుత్వం తీసుకుందన్నారు. ఇక నుంచి ప్రతి నెల మొదటి శనివారం కొవిడ్‌లో తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలతో తాను ముఖాముఖిగా మాట్లాడుతానని చెప్పారు. ఆరుగురు పిల్లలు, వారి కుటుంబ సభ్యులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఇప్పించాలని ఐసీడీఎస్ పీడీ రాధా మాధవికి సూచించారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు తెలియజేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలతో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తదితరులు

## శ్రీబగళాముఖిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

పిట్టలవానిపాలెం, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానానికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ శనివారం విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఆలయ విశేషాలను ఈవోను అడిగి తెలుసుకున్నారు. బాపట్ల రెండవ అడిషనల్ జడ్జి పల్లగాని రాజశేఖర్, తహసీల్దార్ దూళ్ళిపూడి వెంకటేశ్వరరావు, చందోలు ఎస్ఐ ఎం.వెంకటశివకుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు. న్యాయమూర్తికి వేద ఆశీర్వచనాలు నిర్వహించి దుశ్శాలువాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి తీర్థప్రసాదాలు పంపిణి చేశారు.



జస్టిస్ ఎన్‌వీ.శ్రవణ్‌కుమార్‌కు శ్రీబగళాముఖి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో జి.నరసింహమూర్తి

## జిల్లాలో పుష్కలంగా యూరియా : కలెక్టర్

బాపట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో యూరియా పుష్కలంగా ఉందని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. రైతులు సంతోషంగా యూరియా కొని తీసుకెళ్ళవచ్చు అని చెప్పారు. జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్‌కేలు, పీఏసీఎస్ కేంద్రాలు 21 ద్వారా 260 మెట్రిక్ టన్నుల యూరియాను 2,456 మంది రైతులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఇంకా 287 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

## పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా క్యారవాన్ టూరిజం

● కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న దృష్టితో క్యారవాన్ టూరిజంను జిల్లాకు తీసుకురావటం జరిగిందని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని సూర్యలంక సముద్రతీరంలో ఏర్పాటు చేసిన క్యారవాన్ సర్వీస్ లగ్జరీ బస్సును ఎస్పీ బి.ఉమామహేశ్వర్, జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. జిల్లాకు వచ్చే పర్యాటకులకు విశిష్టమైన అనుభవాన్ని పొందేలా ప్రతిచర్య తీసుకుంటున్నామని చెప్పారు. పర్యాటకాభివృద్ధి దిశగా క్యారవాన్ టూరిజం ఒక కొత్త దిశను చూపుతుందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పర్యాటక ప్రదేశాలన్ని సందర్శించే విధంగా, భోజన వసతి కొరకు చెఫ్, పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను వివరించటానికి గైడ్‌ను కూడా క్యారవాన్‌లో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారంలో చివరి శని, ఆదివారాలలో ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వచ్చే పర్యాటకులకు ఉత్తమ అనుభూతి కలగటంతోపాటు తక్కువ ఖర్చుతో అందించే విధంగా క్యారవాన్‌టూరిజం అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ వాహనం వచ్చే శని, ఆదివారాలలో చీరాల బీచ్ వద్ద ప్రజల కోసం ప్రదర్శన ఉంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొని జీయో క్యారవాన్ సంస్థ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



క్యారవాన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, జిల్లా పర్యాటకశాఖాధికారి నాగిరెడ్డి

## గంగపుత్రకాలనీ సమస్యలు పట్టించుకోరా : సీఐటీయూ

బాపట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 1వ వార్డు గంగపుత్రకాలనీలో ఉన్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవటంలేదని సీఐటీయూ నాయకుడు కె.శరత్ ఆరోపించారు. ఆయన శనివారం కాలనీని సందర్శించి సమస్యలు పరిశీలించి స్థానికులతో కలిసి మాట్లాడుతూ ప్రజలు డ్రైనేజి, వీధిదీపాలు, తాగునీరు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలతో కాలనీ చుట్టూ నీరు చేరి దోమల వ్యాప్తి అధికమై పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, లేనిపక్షన మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మీ, సరిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గంగపుత్ర కాలనీలో సమస్యలను స్థానికులతో కలిసి వివరిస్తున్న సీఐటీయూ నాయకుడు శరత్

## నల్లమోతువారిపాలెంలో పశువైద్య శిబిరం

కర్లపాలెం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో బాపట్ల సత్యసాయి గ్రామీణ సేవల విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ అన్సారీ పాల్గొని గేదెలు, గొర్రెలు, మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భకోశ వ్యాధులు, నట్టల నివారణ, గాలికుంటు వ్యాక్సిన్‌లు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తాండ్ర సాంబశివరావు, మాడా శ్రీనివాసరావు, గరిగంటి శ్రీనివాసరావు, సత్యసాయి సంస్థల గ్రామ సేవల విభాగం జిల్లా ఇన్‌చార్జి తుమ్మల శ్రీనివాసరావు, బాలశంకర్‌రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ

పిట్టలవానిపాలెం, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామపంచాయతీలోని రెడ్డిపాలెం టోల్‌ప్లాజాలో చందోలు ఎస్ఐ ఎం.వెంకటశివకుమార్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలులేని వాహనదారులకు అపరాధ రుసుంను విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందోలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆటోడ్రైవర్ల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



ర్యాలీని ప్రారంభిస్తున్న బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు తదితరులు

## ఆటోడ్రైవర్ల సంక్షేమానికి చారిత్రాత్మక పథకం

● ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని ఆటోడ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరో చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో శనివారం ఆటోడ్రైవర్ల సేవలో... కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి విచ్చేసిన లబ్ధిదారులైన ఆటోడ్రైవర్లు ఏర్పాటు చేసిన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో ఆయన స్వయంగా ఆటో నడిపారు. రోశయ్య మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి డీఆర్‌డీఏ పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవణ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 1207 మంది ఆటోడ్రైవర్లకు రూ.కోటి 81 లక్షల 5 వేలు సాయాన్ని వారి ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వంలో వాహనమిత్ర పథకం ద్వారా రూ.10 వేలు ఇచ్చేవారని దానితో పోలిస్తే ఈ పథకం కింద ఆర్థిక సహాయం రూ.5 వేలకు పెంచడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ తమ ఖాతాల్లో జమ అయిన రూ.15 వేలు ద్వారా అన్ని రకాల టాక్స్‌లతో పాటు బీమా కూడా చెల్లించుకోవడం జరుగుతుందని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, ఏఎంసీ చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్‌కుమార్, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, టీడీపీ మండల అధ్యక్షుడు గాజుల వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్, సంగం డెయిరీ డైరెక్టర్ జివిల్‌జి భగవాన్, పార్టీ నాయకులు కనగాల మధుసూదన ప్రసాద్, బాపట్ల ఆర్డీవో అంకమ్మరావు, తహసీల్దార్ సుశీల, ఎంపీడీవోలు రవికుమార్, నరసింహారావు, సుధారాణి, రవిబాబు, మారుతీ, శేషమాంబ, ఈవోపీఆర్‌డీలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబును ఆటోడ్రైవర్లు సత్కరించారు.

### నాడు కొందరికే.. నేడు అందరికి సాయం

● బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు

బాపట్ల, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ హయాంలో కొంతమంది డ్రైవర్‌లకు మాత్రమే ఆర్థికసాయం అందించారని, కూటమి ప్రభుత్వంలో అందరికి సాయం అందిస్తున్నట్లు బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం ఆటోడ్రైవర్‌ల సేవలో కార్యక్రమాన్ని మోటారు వాహనాల తనిఖీ అధికారి రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి సలగల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సత్ సంకల్పంతో ఎన్నికల సమయంలో వాగ్దానం చేయకపోయినా ఆటోడ్రైవర్‌లకు రూ.15 వేల చొప్పున సాయం అందిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో 10వేలు చొప్పున మాత్రమే ఇవ్వగలిగారన్నారు. ఇచ్చిన హామీలన్ని ఏడాది కాలంలోనే పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గానికి 1670 మందికి కోటి 74 లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని బ్యాంక్ ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. చీలురోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు డ్రైవర్‌లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం డ్రైవర్‌లకు మెగా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా, కమిషనర్ జి.రఘునాథరెడ్డి, తహసీల్దార్ షేక్ సలీమా, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ మందపాటి ఆండ్రేయ, సీనియర్ నాయకులు అల్లం గోపికృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, ఫరీద్ మస్తాన్, కూచిపూడి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## డయేరియా కథనంతో కదిలిన యంత్రాంగం

● దళితవాడలో పర్యటించిన డీఐవో

● ఫాస్ట్‌ఫుడ్ ప్రభావంతోనే డయేరియా

వేమూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : వేమూరు 14వ వార్డు దళితవాడలో 20 మందికి డయేరియా ప్రబలిందన్న వార్తకు అధికార గణం స్పందించింది. మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు శనివారం దళితవాడలో పర్యటించారు. తహసీల్దార్ సుశీల, ఎంపీడీవో రవికుమార్ ఉదయం అపరిశుభ్ర వాతావరణాన్ని గుర్తించి తక్షణ చర్యలకు పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. గత ఐదు, ఆరు రోజుల నుంచిడయేరియా ప్రబలితే ఆ ప్రాంతంలో ఉండే ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించి వారిపై ఆగ్రహించారు. డీఈఈ జైకుమార్ తమ సిబ్బందితో మంచినీటి పైపుల లీకేజీని గుర్తించి శాంపిల్స్ సేకరించారు. క్లోరినేషన్ చేయించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి రత్న మన్మోహన్ దళితవాడలో వీధులను పరిశీలించడంతో పాటు డయేరియా సోకిన వారిని స్వయంగా కలిసి వారి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అక్కడ నివసించే వారు ఒకే రోజున ఫాస్ట్ ఫుడ్ ఎక్కువగా తిన్నట్లుగా గుర్తించారు. దాని వలనే డయేరియా ప్రబలిందని నిర్ధారించారు. స్థానిక చర్చిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇంటింటి సర్వే ద్వారా డయేరియా వైరల్ ఫీవర్ సోకిన వారిని గుర్తించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి నవరాణి, సిబ్బంది చేత పారిశుధ్య చర్యలు చేపట్టారు. డాక్టర్ శివన్నారాయణ, రోగులను పరిశీలించి మందులు అందించారు. కొన్ని రోజుల పాటు వైద్య శిబిరం కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. టీమ్ సభ్యులు ప్రభాకరరావు, శ్రీనివాసరావు, టీమ్ లీడర్ డి.శ్రీనివాస్, సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, హెప్సిబా రత్నకుమారి, పున్నారావు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిపై ఆగ్రహిస్తున్న డీఐవో రత్నమన్మోహన్



సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తున్న తహసీల్దార్ సుశీల

## ఎలుకల నివారణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

● టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ

బాపట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఎలుకల నివారణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ కోరారు. మండలంలోని నందిరాజుతోట గ్రామంలో శనివారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని ఏడీఏ కె.ధనరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి జయప్రకాష్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని రెండుశాతం బ్రోమోడయోలిన్ మందును 96శాతం నూక, 2 శాతం నూనెతో కలిపి 10 గ్రాముల పొట్లాలుగా రైతులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, గ్రామ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, వ్యవసాయ సహాయకులు తోట గోపికృష్ణ, కె.రత్నమహాలక్ష్మీ, కందుల బాలకోటేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పిన్నిబోయినవారిపాలెం గ్రామంలో వ్యవసాయాధికారిణి కె.శారద ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ మందు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఏడీఏ కె.ధనరాజు, నీటి సంఘాల నాయకులు పాల్గొని రైతులకు మందు పంపిణి చేశారు. మండలంలోని రైతు సేవాకేంద్రాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

● రేపల్లె : రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకలమందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని వ్యవసాయశాఖ ఏడీ ఎ.లక్ష్మి అన్నారు. మండలంలోని పిరాట్లంక గ్రామంలో ఎలుకలనివారణపై శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఎలుకల నివారణ సామూహికంగా చేయటం వలన వాటిని అరికట్టవచ్చన్నారు. ప్రభుత్వం బ్రోమోలైలిన్ మందును ఉచితంగా సరఫరా చేయటం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖ ఏవో మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

● చెరుకుపల్లి : మండలంలోని అన్ని రైతుసేవాకేంద్రాలలో శనివారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా టి.రత్నకుమార్ సహాయ వ్యవసాయ సంచాలకులు, చీరాల వచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫారూఖ్, ఏఈవోలు రామకృష్ణ, ప్రియాంక, ప్రేమ్‌కుమమార్, గ్రామనాయకులు, రైతులు పాల్గొన్నారు.

● కొల్లూరు : రైతులకు ఎలుకల నివారణ మందును రేపల్లె ఏడీఏ లక్ష్మి, కొల్లూరు మండల వ్యవసాయాధికారి నరేంద్రబాబు పంపిణీ చేశారు. మండల పరిధిలోని దోనేపూడి రైతు సేవా కేంద్రంలో శనివారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం వ్యవసాయాధికారులు నిర్వహించారు. బ్రోమోడయోలిన్ విషపు ఎర మందును రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు, వీఏఏలు, పంచాయితీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

● కర్లపాలెం : రైతులు సామూహికంగా ఎలుకల నివారణకు పూనుకుంటే వాటి బెడద తగ్గుతుందని వ్యవసాయాధికారి సుమంత్ అన్నారు. కర్లపాలెం గ్రామంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షులుగా జడ్పీటీసీ పిట్లు వేణుగోపాలరెడ్డి హాజరయ్యారు. రైతులు వారి విస్తీర్ణానికి తగ్గట్టు నూకలు, నూనె తెచ్చుకుంటే రైతు సేవా కేంద్రం వద్దే మందు కలిపి ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి పర్చూరు ఏడీఏ ప్రవీణ, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



నందిరాజుతోటలోని పొలాలలో ఎలుకల కన్నాల వద్ద మందు పొట్లాలు వేస్తున్న టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతాజయప్రకాష్ నారాయణ, నియోజకవర్గ పరిశీలకుడు శివసాంబిరెడ్డి తదితరులు

● కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామపంచాయతీ వద్ద సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం రైతులకు ఎలుకల నివారణ మందును టీడీపీ, జనసేన పార్టీనాయకులు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు మాడా శ్రీనివాసరావు, ఐటీడీపీ సురేష్, గరిగంటి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయకులు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం : సామూహిక ఎలుకల నివారణను రైతులు సద్వినియోగం చేసుకొని పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారి సీహెచ్ సత్యానంద్ తెలిపారు. మండలంలోని సంగుపాలెంకోడూరు రైతు సేవా కేంద్రంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అష్ఫల్ ఆధ్వర్యంలో ఎలుకల నివారణ మందును రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగుపాలెం గ్రామసర్పంచ్ ఎనికేపల్లి శివకుమారి, సంగుపాలెం ఎంపీటీసీ చెన్నుబోయిన గంగయ్య, కోడూరు సర్పంచ్ ఐనంపూడి శ్రీనివాసరావు, మంతెనవారిపాలెం గ్రామసర్పంచ్ లక్కంరాజు ఆదిలక్ష్మి వెంకటపతిరాజు, పిట్టలవానిపాలెం సర్పంచ్ బొలగాని అరుణకుమారి సుబ్బారావులు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతులకు ఎలుకల నివారణ మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతులు, రైతుసేవాకేంద్రాల సహాయకులు పాల్గొన్నారు.

● వేమూరు : మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రేమ్‌సాగర్ పర్యవేక్షనలో శనివారం మండల పరిధి గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల నుంచి ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టారు. రైతులకు బ్రోమోడయోలిన్ విషంబైట్‌ను తయారు చేసి అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

● అమృతలూరు : మండల పరిధి గ్రామాల్లో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ఏవో ఎం.హేమంత్‌భరత్‌కుమార్ నిర్వహించారు. అమృతలూరులో జరిగిన కార్యక్రమానికి ఎంఎంసీ చైర్ పర్సన్ గొట్టిపూడి పూర్ణకుమారి, సొసైటీ చైర్మన్ రవీంద్రబాబు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. తురుమెళ్లలో పెదపూడి సొసైటీ అధ్యక్షులు కొనరాజు దేవకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రోమోడయోలిన్ మందును రైతులకు అందజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు డి.మాధవి, బి.మణికంఠ, గ్రామ వ్యవసాయ సహాయకులు వాణి, మోనికా, బి.దేవిలాల్ నాయక్, రైతులు పాల్గొన్నారు.



## మరో హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

● మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్

రేపల్లె, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆటోడ్రైవర్ల సేవలో పథకం ద్వారా నియోజకవర్గంలో 1,034 మందికి రూ.1,55,10,000 లబ్ధి చేకూరినట్లు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆటోడ్రైవర్ల ర్యాలీని శనివారం ఆర్డీవో రామలక్ష్మి, శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రకారం ఆటో, మోటార్ క్యాప్స్, మ్యాప్ క్యాప్స్ డ్రైవర్ల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఈ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ డ్రైవర్లు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటిశ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటోడ్రైవర్లను ఆదుకునేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థికంగా బలపడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, దుర్గామల్లేశ్వరస్వామి బోర్డు కమిటీ సభ్యులు జీవీ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు కొలసాని రాము, బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు, అన్నం సాయివరప్రసాద్, బేతపూడి కోటేశ్వరరావు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.



ఆటో ర్యాలీని జెండాఊపి ప్రారంభిస్తున్న ఆర్డీవో రామలక్ష్మి, అనగానిశివప్రసాద్

## పేద, మధ్యతరగతికి ఎన్డీయే ప్రభుత్వం సూపర్ గిఫ్ట్

పిట్టలవానిపాలెం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : సూపర్ జీఎస్‌టి సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పిట్టలవానిపాలెం గ్రామసచివాలయంలో ఎన్డీయే ప్రభుత్వం పేద, మధ్య తరగతి వారికిచ్చిన సూపర్ గిఫ్ట్ అని ఎంపీడీవో సీహెచ్ శేఖర్ అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ.15వేలు ఆదా చేసుకోవటంతో జీఎస్‌టి తగ్గింపు వల్ల వ్యాపారులకు అమ్మకాలు పెరిగేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామసభలు నిర్వహించి ప్రజలకు జీఎస్‌టి గురించి ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం గ్రామ సర్పంచ్ బొలగాని అరుణకుమారి సుబ్బారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎ.ప్రసాదరావు, జీఎస్టీ అధికారి, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో శేఖర్, సర్పంచ్ అరుణకుమారి తదితరులు

● కర్లపాలెం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలం నల్లమోతువారిపాలెం గ్రామపంచాయతీ వద్ద శనివారం జీఎస్టీ తగ్గింపు అవగాహన కరపత్రాన్ని టీడీపీ పార్టీనాయకులు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మాడా శ్రీనివాసరావు, గ్రామపెద్దలు, ఐటీడీపీ నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించిన వ్యక్తి అరెస్టు

చెరుకుపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించిన కేసులో గుళ్ళపల్లికి చెందిన వాగు దినేష్ అనే యువకుడిని అరెస్టు చేశామని, అతడిని కోర్టులో ప్రవేశపెడతామని తెలియజేశారు. ప్రస్తుతం భట్టిప్రోలు ఈవోపీఆర్డీగా పని చేస్తున్న ఈవూరి విజయబాబు గతంలో గుళ్ళపల్లి, చెరుకుపల్లి పంచాయతీలలో ఈవోగా పని చేశారు. విజయ్‌బాబుపై వాట్సాప్‌లో ఆయన ఫొటోపెట్టి అసభ్యకరమైన మెసేజ్‌లు పెట్టడంతో ఆయన దినేష్‌ను ప్రశ్నించగా విజయబాబుపై బెదిరింపులకు దిగి అసభ్యకరంగా దూషించడంతో విజయ్‌బాబు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి ముద్దాయిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అతను ఇంతకుముందే హోమ్‌గార్డుని కొట్టిన కేసులో నిందితుడిగా ఉండి బెయిల్‌పై ఉన్నాడు.



నిందితుడు దినేష్

## వడ్డీల పేరుతో వేధిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

రేపల్లె, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : అధిక వడ్డీల పేరుతో పేద, మధ్య తరగతి వారిని వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లో శనివారం ఐఐహెచ్‌ఎఫ్ఎల్ అధిక వడ్డీ రుణాల బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళ పట్టాలను తీసుకుని బెదిరిస్తున్న ఐఐహెచ్‌ఎఫ్ఎల్ సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పిరుణాలు ఇచ్చిన అధిక వడ్డీని తీసుకుంటున్న ప్రభుత్వం జోక్యం చేసుకుని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు కె.నాంచారమ్మ, షకీర, సిహెచ్‌ప్రకాష్, జీ.ఆగస్టీన్, దుర్గాప్రసాద్, సింధూదేవి, శైలజ, కె.బసవమ్మ, వై.శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## నరసాయపాలంలోని రేషన్ దుకాణంపై కేసు నమోదు

బాపట్లరూరల్, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామంలో రేషన్ దుకాణంపై శనివారం సివిల్ సప్లై అధికారులు దాడి నిర్వహించారు. దాసి శేషగిరిరావు నిర్వహిస్తున్న రేషన్ దుకాణంలో బియ్యం 1.15 క్వింటాలు ఉండాల్సి ఉండగా 23.85 క్వింటాళ్ళు బియ్యం అదనంగా ఉండటం వలన కేసు నమోదు చేయటం జరిగిందని సీఎస్ డీటీ సివిఎల్ ఫణికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూఅధికారి ఆనంద్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ

బాపట్ల, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో బాపట్ల ఆర్టీసీ డిపో ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థ చైర్మన్ డాక్టర్ బి.శరత్ బోస్ మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెద్దవి చేస్తే పర్యావరణ సమతుల్యతను కాపాడతాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుండి రక్షిస్తాయన్నారు. కార్యక్రమంలో పి.నాగేశ్వరరావు, గురజాల శ్రీనివాసరావు, వంకాయలపాటి హరిబాబు, కె.సుబ్బారావు, అల్లాడి రవికుమార్, కరణం రవీంద్రబాబు, మద్దిన ప్రసన్నాంజనేయులు, కె.శంకరరావు, జోత్స్న, సోముల ప్రసాద్ పాల్గొన్నారు.




ఆర్టీసీ డిపో ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మానవతా స్వచ్ఛంధ సేవాసంస్థ ప్రతినిధులు

## అవీ..ఇవీ..

### అథ్లెటిక్స్‌లో కడవకుదురు విద్యార్థిని ప్రతిభ

● జావలిన్ త్రోలో బంగారు పతకంతో మెరిసిన ఐశ్వర్య



ఐశ్వర్యను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

చినగంజాం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముస్నం ఐశ్వర్య రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్రా రామారావు పాఠశాల ఆవరణలో శనివారం ఉదయం జరిగిన అసెంబ్లీలో ఆమెను సన్మానించి అభినందించారు. పాఠశాలలో ఐశ్వర్య పదో తరగతి చదువుతున్నట్లు హెచ్‌ఎం తెలిపారు. సెప్టెంబరు 26వ తేది నుండి 28వ తేది వరకు నాగార్జున యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో ఐశ్వర్య పాల్గొన్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్‌లోని జావెలిన్ త్రోలో బంగారు పథకం సాధించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపిన ఐశ్వర్యను ఈ నెల 10వ తేదీ నుంచి 4వ తేది వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరిగే 40వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2025 పోటీలకు ఎంపిక చేసినట్లు ఎస్ఎస్ఐ అథ్లెటిక్ కోచ్ కుక్కల అనంతకుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### చిదంబరేశ్వరస్వామికి సూర్యకిరణాభిషేకం



చిదంబరేశ్వరస్వామిని తాకిన సూర్యకిరణాలు

చినగంజాం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : చినగంజాంలోని గంగా పార్వతి సమేత చిదంబరేశ్వరస్వామి దేవస్థానంలోని శివలింగాన్ని శనివారం సూర్యదయ వేళ కొన్ని నిమిషాల పాటు భానుని లేలేత కిరణాలు తాకాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి కొల్లిపర అప్పారావు మాట్లాడుతూ అశ్వయుజ మాసం, మాఘమాసాలలో సూర్య కిరణాలు స్వామి వారిని అభిషేకిస్తుంటాయన్నారు. శనివారం ఉదయం 6.50 గంటల నుండి పది నిమిషాల పాటు స్వామి వారి లింగాకారాన్ని భానుడి కిరణాలు తాకినట్లు తెలిపారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యకిరణాలు స్వామి వారిని అభిషేకించే దృశ్యాన్ని భక్తులు తిలకించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మరో పది రోజుల పాటు స్వామి వారిని సూర్యకిరణాలు తాకుతున్నాయని ఆలయ పూజారి తెలిపారు.

### వైభవంగా కన్యకాపరమేశ్వరి నగరోత్సవం





అద్దంకిలో అమ్మవారికి విశేష అలంకరణ, హాజరైన భక్తులు

అద్దంకి, అక్టోబరు4: దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల ముగింపులో భాగంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి నగరోత్సవం శనివారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో 54వ శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించారు. శనివారం రాత్రి దేవాలయం వద్ద రథోత్సవము ప్రారంభం సందర్భంగా చైర్మన్ వూటుకూరు రామకోటేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు వాయిద్యాలు, కళాకారుల నృత్యాలు మధ్య అమ్మవారి నగరోత్సవం సాగింది. మెయిన్‌రోడ్డు, పాతబస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, భవానిసెంటర్, పాతగాంధీబొమ్మ సెంటర్ మీదుగా రథోత్సవము ఉత్సాహంగా సాగింది. చైర్మన్ వూటుకూరి రామకోటేశ్వరరావు, చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు,అర్వపల్లి హనుమంతరావు, నేరేళ్ళ శ్రీనివాసరావు,పోకూరి శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో రథోత్సవము సాగింది. ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

మార్టూరు, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): స్థానికంగా అమ్మ ఆశ్రమంలో శనివారం హైదరాబాదుకు చెందిన మైనేని విఠల్ సంధ్యారాణి దంపతులు పేదలకు వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం వారికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమం అధ్యక్షులు చందు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి కొలుసు పార్థసారధి



ర్యాలీ ప్రారంభిస్తున్న మంత్రి పార్థసారధి

అద్దంకిటౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆటోడ్రైవర్ల సేవ'లో కార్యక్రమం అద్దంకిలో నిర్వహించగా ముఖ్య అతిథిగా మంత్రి పార్థసారధి, కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌లు హాజరై జండా ఊపి ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ఆటోర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆటోలో కలెక్టర్ వినోద్‌కుమార్, ఇతర అధికారులను ఎక్కించుకుని నడుపుకుంటూ ఎస్సీ కన్వెన్షన్ వరకు వెళ్లారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పథకం ప్రారంభించే కార్యక్రమాన్ని ఎల్‌ఈడీ స్క్రీన్‌ల ద్వారా వీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లుకు ఏటా 436 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఈ పథకం కింద ప్రతి ఆటోడ్రైవర్‌కు రూ.15 వేలు చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి జిల్లాలో 6859 మంది లబ్ధిదారులకు 10,28,85,000 కోట్ల రూపాయాలు ఖతాలల్లో జమ చేయడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఇకపై ఆటో డ్రైవర్లకు పోలీసుల వేధింపులు ఉండవన్నారు. ఆటోడ్రైవర్లకు ఇబ్బంది కలిగించే జీవోలను రద్దు చేస్తామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. యువతలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి 20 లక్షల మందికి ఉద్యోగాలను కల్పించడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ఇటీవలే స్త్రీశక్తి పథకం అమలుచేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి టి.కృష్ణ పరందామ రెడ్డి, ఆర్‌డీవో తూమాటి చంద్రశేఖర్‌నాయుడు, డీఎల్‌డీవో విజయ లక్ష్మి, ఏపీడీ బత్తిన సింగయ్య, వ్యవసాయ కార్పొరేషన్ డైరెక్టర్ నాగినేని రామకృష్ణ, అద్దంకి, సంతమా గులూరు ఏఎంసీ చైర్మన్‌లు వరగాని పద్మవతి, తేళ్ల ప్రోలు రమేష్, స్వచ్ఛంద్ర కార్పోరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మందా నాగేశ్వరరావు, పెంట్యాల రామాంజనేయులు, వడ్లవల్లి పూర్ణచంద్రరావు, ఎం.త్రిమూర్తులు, రంగిశెట్టి సాంబశివరావు(లహరి), ఆటోవర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నాగిపోగు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

**ఆటోడ్రైవర్ల సేవలో ఎమ్మెల్యే**

చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటోడ్రైవర్ సేవలో కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని స్వయంగా ఆటో నడిపి అందరినీ ఉత్సాహ పరిచారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆటో అన్నలకు వాహనమిత్ర ద్వారా రూ.10 వేలు ప్రకటించినప్పటికీ, అమలులో చిత్తశుద్ధి లేదన్నారు. దీంతో కూటమి ప్రభుత్వం రూ.15 వేలకు పెంచి అమలులో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. అలాగే జిల్లా చేనేత, జౌళిశాఖ శాఖా కార్యాలయంలో వస్త్రాలపై జీఎస్టీ భారం తగ్గించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎన్‌టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం**

యద్దనపూడి,(మార్టూరు)అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): యద్దనపూడి మండలంలోని అనంతవరం గ్రామంలో శనివారం ఆటోడ్రైవర్లు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆటోలతో వచ్చిన డ్రైవర్లు నివాళులు అర్పించారు. ఆటో డ్రైవర్ల సేవద్వారా పథకం ద్వారా తొలివిడత గ్రామంలోని 10 మందికి నగదు వారి ఖాతాలలో జమఅయ్యింది. దీంతో వారు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాముల రమేష్, దేవరపల్లి కోటయ్య, కూరాకుల వీరాస్వామి, తాళ్లూరి సుబ్బారావు టీడీపీ నాయకులు తారకరామారావు, కొరటాల వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు. 'ఆటోడ్రైవర్ల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం కూటమి నాయకులు ప్రారంభించారు. ముందుగా నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి నేతృత్వంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. స్థానిక బొమ్మల కూడలి నుంచి పంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు షేక్.షంషుద్దీన్, తిరుములశెట్టి శ్రీహరి, కారుమంచి కృష్ణ, కోడూరి శేషబ్రహ్మాచారి, మండలపార్టీ అధ్యక్షులు ఎన్.రంగయ్య చౌదరి, పొద వీరయ్య, టి.నాగేశ్వరరావు, విన్నకోట అజేయ్, పట్టణపార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, మామిడిపాక హరిప్రసాద్, ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, మోటార్ వెహికల్ ఆఫీసర్ రవి నాయక్, ఇన్‌చార్జి ఎంపీడీవో పి.వెంకటసామి, పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీను (గ్యాస్) షేక్.గౌస్ భాషా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యం.. కాటేస్తోంది

(5వ పేజీ తరువాయి)

గుంటూరు(తూర్పు), అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కాలుష్యం కంటికి కనబడదు. కానీ పెనుభూతంలా మారి మనల్నే మింగేస్తోంది. కళ్లెదుట ఢిల్లీ ఓ ప్రత్యక్ష ఉదాహరణ. రాత్రికిరాత్రే ఢిల్లీ కాలుష్యం కోరల్లో చిక్కుకోలేదు. సరైన చర్యలు లేకపోవడం.. ప్రజల్లో నిర్లక్ష్యం.. వంటి కారణాలతో ఢిల్లీవాసులు ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నారు. ఢిల్లీ అంతటి పరిణామాలు ప్రస్తుతం జిల్లాలో కనిపించకపోయినా భవిష్యత్తులో ముప్పు ముంచుకువస్తోందని తెలుస్తోంది. గాలి కాలుష్యంతో పాటు ప్లాస్టిక్, ఈ-వ్యర్థాలు ఇటు మానవుల ఆరోగ్యం, అటు పర్యావరణానికి పెనుముప్పుగా మారుతున్నాయి. ప్రస్తుతం పెరిగిపోతున్న క్యాన్సర్ తదితర జబ్బులే ఇందుకు ఉదాహరణగా కనిపిస్తున్నాయి. ఇష్టం వచ్చినట్లుగా వినియోగిస్తున్న ప్లాస్టిక్‌తో కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది. ప్లాస్టిక్ గాలిలో, నీటిలో, ఆహారంలో కలిసి ప్రాణాలను తీస్తోంది. అయినా ప్రజలు నిర్లక్ష్యం వీడటంలేదు. ప్రస్తుతం జిల్లాలో ఏడాదికి 7 శాతానికి పైగా ఈ-చెత్త వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. ఇది 16-20 శాతానికి పెరిగితే ఈ-స్క్రాబ్ ఎమర్జెన్సీ ప్రకటించే అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలుష్యం కట్టడికి ప్రభుత్వ యంత్రాంగం కృషితో పాటు, అదే స్థాయిలో ప్రజలు సహకరించాలి. లేకపోతే స్వచ్ఛత, కాలుష్యం వంటి విషయాల్లో పరిష్కారం దొరకదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

**ఈ- చెత్తతో.. ఎండలు మండే**

ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం నానాటికీ పెరిగిపోతోంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో ఇళ్లలో చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎలక్ట్రానిక్ పరికరాలను ఇష్టారీ తిన వినియోగిస్తున్నారు. చెడిపోయిన తర్వాత వాటిని చెత్తలో వేస్తున్నారు. దీంతో ఈ-చెత్త (ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలు) పెనుముప్పు గా మారుతోంది. ఇళ్లలో, రోడ్లపై, కాల్వల్లో, నదుల్లో, సముద్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలకు మించి ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఈ-చెత్తతో గతంలో కంటే ఈ ఏడాది వేసవిలో ఉష్ణోగ్రతలు రెండు శాతం మేర పెరగనున్నాయని వాతావరణ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ-చెత్త వ్యర్థాలపై అవగాహన, సైక్లింగ్ పరిశ్రమల స్థాపన వంటి విషయాలపై విజయవాడ, గుంటూరు నగరాల్లో అనేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా కార్యరూపం దాల్చలేదు.

**గుంటూరులో గాలి కాలుష్యం**

దేశవ్యాప్తంగా అధికంగా కాలుష్యం నమోదయ్యే 132 నగరాల్లో గుంటూరు కూడా ఒకటి. పరిశ్రమలు, గృహ, శబ్ద కాలుష్యాలు పెద్దగా లేకపోయినా వాయు కాలుష్యం వల్లే ఈ జాబితాలో గుంటూరు చేరింది. కాలం చెల్లిన వాహనాలతో నగరానికి ఈ పరిస్థితి వచ్చిందని కేంద్ర కాలుష్య నియంత్రణ సంస్థ తన నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం గుంటూరులో వాయు కాలుష్యం 65-67 మైక్రోగ్రామ్స్ క్యూబిక్ క్యూడ్(ఎంజీ క్యూక్యూ)గా మధ్య నమోదవుతుంది. 60 ఎమ్‌జీ క్యూక్యూ కంటే తక్కువగా ఉంటే సాధారణస్థితి. అయితే 2015లో గుంటూరులో వాయు కాలుష్య శాతం 63 ఎమ్‌జీ క్యూక్యూగా నమోదైనట్లు గణంకాలు చెబుతున్నాయి. అప్పట్లో దీనిపై జిల్లా ఉన్నాతాధికారులు అత్యవసర సమావేశం నిర్వహించి ఎట్టి పరిస్థితిల్లో 2019 నాటికి వాయు కాలుష్య శాతాన్ని 58 ఎమ్‌జీ క్యూకూ తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ అది నేటికి కార్యరూపం దాల్చలేదు.

**ఆరోగ్యంపై.. తీవ్ర ప్రభావం**

- కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలతో జంతువులతో పాటు, మానవాళి ఆరోగ్యానికి పెను ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఊపిరితిత్తులతో పాటు ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుంది.
- ప్లాస్టిక్‌ను కాలిస్తే డయాక్సిన్, ఫ్యూరాన్ విషవాయువులు క్యాన్సర్‌ను కలగజేస్తాయి.
- రంగుల సంచుల తయారీలో వాడే సీసం, క్యాడ్మియం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సీసం పిల్లల పెరుగుదల, జ్ఞాపకశక్తిని హరిస్తోంది. క్యాడ్మియం కిడ్నీలను దెబ్బతీస్తుంది.
- ప్లాస్టిక్ కవర్లు, బాక్సుల్లో వేడి ఆహార పదార్థాలను నిల్వ చేస్తే ప్రమాదకరమైన ప్లాస్టిక్ గ్రాన్యుల్ పిగ్మంట్లు ఆయా పదార్థాల్లో కలసి క్యాన్సర్‌కు దారి తీస్తాయి.
- ప్లాస్టిక్ వ్యర్థాల పునర్ వినియోగ ప్రక్రియలో వెలువడే క్లోరినేటెడ్ హైడ్రోకార్బన్లు కేంద్రనాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయి.
- ఈ-చెత్త వల్ల మానవ ఎదుగుదల లోపాలు, బుద్ధిమాంద్యం, రోగనిరోధక వ్యవస్థను బలహీనం చేస్తోంది. గుండె, కిడ్నీల అవయువాల పనితీరు దెబ్బతీస్తోంది.

## 'డీఎల్‌డీవో' ప్రక్షాళన!

(5వ పేజీ తరువాయి)

కార్యాలయం ముస్తాబైంది. ఒక్కో కార్యాలయంలో కనీసం 8 నుంచి 12 మంది వరకు సిబ్బంది విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక కార్యాలయాల మరమ్మతులు, ఫర్నీచర్, మౌలిక వసతుల కల్పనకు ఉమ్మడి జిల్లా జడ్పీ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు సమాచారం. పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి ఇటీవలే ప్రభుత్వం వివిధ విభాగాల అధికారుల హోదాపై స్పష్టత ఇస్తూ గెజిట్ కూడా విడుదల చేసింది. దానిలో డీఎల్‌పీవో, ఎంపీడీవోలుగా పనిచేస్తున్న వారు పదోన్నతిపై డీఎల్‌డీవోలు అవుతారని స్పష్టం చేసింది

**సమర్థవంతంగా వినియోగించుకోవడానికి...**

డీఎల్‌డీవో వ్యవస్థను పటిష్టంగా తీర్చిదిద్ది.. డివిజన్ స్థాయిలో జరిగే ప్రతి పనిపై వారి పర్యవేక్షణ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఫలితాల విషయంలో కూడా వారినే జవాబుదారీ చేయడం వల్ల పల్లెపనుల్లో వేగం పెంచవచ్చనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఇందు కోసమే డివిజన్ స్థాయిలో రెవెన్యూ అధికారితో సమానంగా డీఎల్‌డీవోలకు కూడా ప్రత్యేక కార్యాలయం, సిబ్బందిని సమకూర్చి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది.

**ఉమ్మడి జిల్లాలు కేంద్రంగానే...**

జిల్లాల పునర్విభజన జరిగి మూడేళ్లు దాటినా జడ్పీ విభాగం మాత్రం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికనే కొనసాగుతోంది. ప్రభుత్వం డీఎల్‌డీవోల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలనే నిర్ణయానికి వచ్చినప్పటికీ సత్వర నిర్ణయాల విషయంలో జడ్పీ సీఈవో ఆదేశాలే అంతిమం కానున్నాయి. నిధుల కేటాయింపు విషయంలో కొత్త జిల్లాల్లోని డివిజన్లకు కొన్ని చిక్కుముళ్లు ఎదురవుతున్నాయి. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత నివ్వడం వల్ల జిల్లాల వారీగా కొత్తగా కొలువుదీరే జడ్పీల్లో డీఎల్‌డీవోల ప్రాముఖ్యం మరింతగా పెరగనుంది.

## ఆలనాపాలనా కరువై..!

● వృద్ధుడిని ఆస్పత్రి ప్రాంగణంలో వదిలి వెళ్లిన కుమారుడు

● ఆయన వస్తాడని 25 రోజులుగా పడిగాపులు

● పెద్దవడ్లపూడిలో ఇంటికి తీసుకెళ్లమని విలపిస్తున్న తండ్రి



ఆస్పత్రి వద్ద రోదిస్తున్న తండ్రి బాషా

చీరాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : వృద్ధాప్యంలో ఉన్న ఆయనకు నేడు ఆలనా పాలన కరువైంది. కన్న కుమారుడే ఆ వృద్ధుడిని చీరాల వైద్యశాల ప్రాంగణంలో వదిలి వెళ్లడంతో 25 రోజులుగా ఆయన తల్లడిల్లుతున్నాడు. తనను పెద్దవడ్లపూడిలోని తన ఇంటికి చేర్చాలని ఆయన విలపించడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. బాధితుడి కథనం మేరకు.. గుంటూరు జిల్లా పెదవడ్లపూడికి చెందిన బాషాఖాన్ వృద్ధాప్యంలో ఉన్నాడు. ఈక్రమంలో ఏసీ మెకానిక్ పనిచేస్తున్న కుమారుడు అబ్దుల్ హుస్సేన్‌సాబ్ 25 రోజుల క్రితం బాషాఖాన్‌ను చీరాలకు తీసుకొచ్చాడు. ఇక్కడి వైద్యశాలలో చూపిస్తానని చెప్పి, ప్రాంగణంలోని మెట్లు వద్ద కూర్చొబెట్టాడు. లోనికి వెళ్లి ఓపీ రాయించకొని వస్తా నని చెప్పి వెళ్లాడు. ఆ రోజు నుంచి కొడుకు కనిపించలేదు. దీంతో కుమారుడి కోసం చుట్టుపక్కల వెదికీ దిక్కుతోచని స్థితిలో తండ్రి విలపిస్తున్నాడు. అయితే ఆస్పత్రి ప్రాంగణంలో స్వచ్ఛంద సంస్థలు అన్నదానం చేస్తుండడంతో ఎలాగోలా నెట్టుకొస్తున్నాడు. రాత్రిళ్లు అరుగులపై పడుకుని రాత్రంతా ఏడుస్తున్నట్లు సిబ్బంది, రోగులు చెబుతున్నారు. ఇప్పటికైనా తనను కుటుంబం చెంతకు చేర్చాలని ఆయన విలపిస్తున్నాడు.

### మూడు కోడిపుంజులు చోరీ

బల్లికురవ, అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): విలువైన మూడు కోడిపుంజులు అపహరణకు గురైన ఘటన మండల కేంద్రం బల్లికురవలో చోటుచేసుకొంది. గ్రామానికి చెందిన పావులూరి సుబ్బారావు అను రైతు చెరువు అలుగు వద్ద హోటల్ నిర్వహిస్తున్నాడు. అక్కడ కోడి పుంజులను పెంచుతున్నాడు. గదిలో ఉంచిన కోడి పుంజులను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. చోరీకి గురైన కోడిపుంజుల విలువ సుమారు రూ.50 వేల పైన ఉంటుందని బాదితుడు వాపోతున్నాడు. జాతిపుంజులు కావడంతో ఎంతో ఇష్టంగా పెంచుతున్నానని ఎవరో కాపు కాసి చోరీ చేశారని అయన వాపోయాడు.

### అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి చేయూత

యద్దనపూడి,(మార్టూరు)అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): యద్దనపూడి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్‌కే సుభానికి మెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ చేయూతనందించింది. ఆయన ఇంటికి వెళ్లి కమిటి సభ్యులు రూ.7 వేల నగదు , 25 కిలోలు బియ్యం, నిత్యావసర వస్తువులను అందచేశారు. అనంతరం ఆయన ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పఠాన్ ఖాదర్‌వలి, కేబుల్ బాషా, పుట్టా అయ్యప్పస్వామి, సుభాని, కరీం తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గానికి సేవ చేయడమే ధ్యేయం

● డాక్టర్ అశోక్‌కుమార్



మాట్లాడుతున్న డాక్టర్ అశోక్‌కుమార్

అద్దంకి, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): అద్దంకి నియోజకవర్గ ప్రజలకు సేవచేయడమే ధ్యేయం అని వైసీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితుడైన డాక్టర్ అశోక్‌కుమార్ శనివారం తనపుట్టిన రోజు సందర్భంగా పిడుగురాళ్ల నుంచి సంతమాగులూరు అడ్డరోడ్డు మీదుగా శింగరకొండకు ర్యాలీగా చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూకట్ల కన్వెన్షన్‌లో జరిగిన పుట్టిన రోజు వేడుకలలో డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడారు. అద్దంకి నియోజకవర్గంలో వైద్యం, విద్య, ఉపాధి, మహిళాసాధికారిత కల్పన కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగార్జున, మాజీ ఎంపీ సురేష్, నర్సరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తూమాటి మాధవరావు, గౌతంరెడ్డి, స్థానిక వైసీపీ నేతలు పాల్గొన్నారు.

### రాష్ట్రీయ రహదారిపై వైదన వద్ద ఉద్రిక్తత

● వైసీపీ శ్రేణులు ర్యాలీ రావడంతో అడ్డుకొన్న పోలీసులు

● వాగ్వాదానికి దిగిన నేతలు



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న వైసీపీ నేతలు

బల్లికురవ, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రాష్ట్రీయ రహదారి వైదన గ్రామం వద్ద శనివారం వైసీపీ శ్రేణులు ఒక్కసారిగా రావడంతో పోలీసులు వారిని నియంత్రించడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అద్దంకి వైసీపీ ఇన్‌చార్జిగా చింతలపూడి ఆశోక్ కుమార్ బాధ్యతల స్వీకారం కార్యక్రమం నిర్వహించనుండడంతో పలు గ్రామాల నుండి వైసీపీ శ్రేణులు అద్దంకి వైపు వచ్చాయి. అద్దంకిలో ఇన్‌చార్జి మంత్రి కార్యక్రమం జరుగుతుండడంతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు వైదన గ్రామం వద్ద వైసీపీ శ్రేణుల వాహనాలను నిలిపివేశారు. దీంతో వారు పోలీసులతో వాదనకు దిగారు పోలీసులు పలు దఫాలుగా వాహనాలను వదిలిపెట్టారు. వైసీపీ శ్రేణులు మాత్రం తమ ర్యాలీని అడ్డుకొన్నారని ఆరోపించగా పోలీసులు మాత్రం శాంతి భద్రతల నేపథ్యంలోనే నిలిపివేసినట్లు తెలిపారు.

### శ్రీశైలం ఆలయ కమిటీ సభ్యునిగా అనిల్‌కుమార్



అనిల్‌కుమార్

పర్చూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ శైవక్షేత్రం(శ్రీశైలం) ఆలయ కమిటీ సభ్యునిగా (డైరెక్టర్) పర్చూరుకు చెందిన ఆలా అనిల్ కుమార్ నియమితులయ్యారు. దీంతో ఆయన్ను పలువురు అభినందించారు. పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన పార్టీలో కీలక నేతగా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషిచేస్తున్నారు. అనిల్ సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం పదవి లభించేలా చొరవ చూపింది.. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనే పేరొందిన ప్రముఖ ఆలయానికి డైరెక్టర్ పదవి దక్కడంపై జనసైనికులు ప్రజాకూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమించినందుకు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్‌కల్యాణ్, రాష్ట్ర పౌరశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### కూటమి ప్రభుత్వం గొప్ప అవకాశం అందించింది

● విలేకరుల సమావేశంలో జనసేన నేత అనీల్‌కుమార్

● సమావేశంలో ఆందోళన వ్యక్తం చేసిన మరోవర్గం

చీరాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : పరమాత్మునికి సేవ చేసుకునే భాగ్యం కూటమి ప్రభుత్వం కల్పించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అరుదైన గౌరవం అందించారని పర్చూరు జనసేన నాయకులు అలా అనీల్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా శ్రీశైలం పాలక మండలి సభ్యుడిగా ఆయనను నియమించింది. పర్చూరు నుండి అనీల్‌ను, అలాగే శ్రీకాళహస్తీ దవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులుగా టీడీపీ నుంచి చీరాలకు చెందిన కొమ్మనబోయిన రజనీకు పదవులు కల్పిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో శనివారం చీరాల ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన అనీల్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. అయన వెంట లక్ష్మీనారాయణ, పసుపులేటి సాయి, కారంపూడి పద్మినీ, మల్లీశ్వరీ ఉన్నారు. అయితే అదే సమయంలో చీరాల జనసేన నేతలు గూడూరు శివరామప్రసాద్, తోట రాజశేఖర్ మరి కొందరు అక్కడికి చేరుకుని సమావేశాన్ని వ్యతిరేకించారు. పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ప్రాధాన్యత కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చీరాలకు సంబంధం లేని వారు ఇక్కడ సమావేశాలు నిర్వహించడంపై బహిరంగంగానే ఆక్షేపించారు.

### జీఎస్‌టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు

పంగులూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం జీఎస్‌టీ తగ్గించడంతో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు కలుగుతుందని ఎంపీడీవో కె.స్వరూపారాణి అన్నారు. పంగులూరు వెలుగు కార్యాలయంలో శనివారం జీఎస్‌టీ తగ్గింపు సూపర్ సేవింగ్స్‌పై వీవోఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ వైద్యసేవలపై పన్ను భారం పూర్తిగా తగ్గించడంతో వైద్యఖర్చుల భారం తగ్గనుందన్నారు. జీఎస్‌టీ తగ్గింపు వలన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయని, వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన ఉపకరణల ధరలు తగ్గి రైతాంగానికి మేలు కలుగుతుందన్నారు. ఏపీఎం. కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్త్రీనిధి మేనేజర్ నాగశంకర్, మండల సమాఖ్య కార్యదర్శి కమలకుమారి , వీవోఏలు పాల్గొన్నారు.